జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528


కృష్ణ | శుక్రవారం 12 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక : 167 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ

- ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీతో విద్యార్థులకు భవిష్యత్తు నైపుణ్యాలు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు
- పేదరిక నిర్మూళన, భారీస్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర రోడ్‌మ్యాప్



**ఢిల్లీ**

ఏపీలో కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తామని పేర్కొన్నారు. ఢిల్లీలో గురువారం జరుగుతున్న నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర ఏ2047' ప్రతిష్ఠాత్మక విజన్ ప్లాన్‌ను సమర్పించారు. పేదరిక నిర్మూళన, భారీస్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర రోడ్‌మ్యాప్ ప్రకటించారు. గడిచిన రెండేళ్లలో ఏపీ పారదర్శక విధానాల వల్ల రూ. 23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులని ఆకర్షించామని వెల్లడించారు. ఆర్టీజీఎస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 'అవేర్' వంటి ప్రిడిక్టివ్ టూల్స్‌తో ఏపీలో సాంకేతిక పాలన కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పెట్టుబడుల కోసం - మిగతా3లో



## చంద్రబాబే పోలీస్.. చంద్రబాబే లాయర్

- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్
- మెగా డీఎస్సీ స్కామ్‌పై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్
- డీఎస్సీ మాత్రమే కాదు, ఏ పరీక్షకైనా పేపర్ తయారీ, ప్రశ్నలు అప్‌లోడ్ చేయడం, డిజిటల్ నిర్వహణ ఇవన్నీకూడా అత్యంత గోప్యంగా జరగాలి
- కానీ ఈ ప్రభుత్వంలో ఆ రహస్య ప్రక్రియకు పూర్తిగా తూట్లు పొడిచారు.
- డీఎస్సీ పరీక్షల్లో పారదర్శకతను దెబ్బతీసింది,



## మధ్యవర్తిత్వం నాకు చాలా ఇష్టమైన విషయం

- న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వం గురించి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- మధ్యవర్తిత్వం తనకు చాలా ఇష్టమైన విషయమని వెల్లడి
- దేశంలోని ప్రతి పట్టణం, వీధిలో ప్రజలకు మధ్యవర్తిత్వం అంటే ఏమిటో తెలుసన్న సీజేఐ

## ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత ఉన్నా అభివృద్ధి పథంలో భారత్



- ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం
- పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రమంత్రులు హాజరు
- వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేసుకునే దిశలో కేంద్ర, రాష్ట్రాల సమష్టి బాధ్యత మరింత పెరుగుతుంది

## ఓటు చోరీ.. ఇప్పుడు సీటు చోరీ



- దేశాన్ని మోదీ సర్వనాశనం చేశారు
- ఆయన పాలనలో అన్ని వర్గాలకు కష్టాలే మిగులుతున్నాయి
- పెండింగ్ కేసులు లేవు. బీజేపీ చేసిన చిన్న అభ్యంతరం ఆధారంగా ఈసీ ఆమె నామినేషన్‌ను రద్దు చేసింది
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



## కాంగ్రెస్‌లో టీఎంసీ విలీన వార్తలు పూర్తిగా అవాస్తవం

- ఇండియా కూటమిని బలోపేతం చేసేందుకు టీఎంసీ, కాంగ్రెస్ నాయకత్వం మధ్య చర్చలు
- ఇతర పార్టీల ఎంపీలతో రాజీనామా చేయించి బీజేపీలో చేర్చుకోవడం 'సీటు దొంగతనం' లాంటిది
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె సి వేణుగోపాల్

# క్షేత్రస్థాయిలో 'అలసత్వ' అడ్డంకులు



- నిలిచిన గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు
- క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యంతో కుంటుపడుతున్న విజయవాడ-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రాజెక్టు పనులు
- న్యాయపరమైన చిక్కులు తొలగి అనుమతులు వచ్చినా, కింది స్థాయి అధికారుల ఉదాసీనతతో ముందుకు కదలని దస్త్రాలు

**అమరావతి**

విజయవాడ-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రాజెక్టు పనులు క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యంతో కుంటుపడుతున్నాయి. న్యాయపరమైన చిక్కులు తొలగి అనుమతులు వచ్చినా, కింది స్థాయి అధికారుల ఉదాసీనతతో దస్త్రాలు ముందుకు కదలడం లేదు. విచారణలు పూర్తై నెలలు గడుస్తున్నా అవార్డులు జారీ కాకపోవడంతో పరిహారం చెల్లింపులు నిలిచిపోయాయి. పరిహారం ఇవ్వనిదే పనులు చేపట్టవద్దంటూ భూయజమానులు అడ్డుకుంటున్నారు. దీంతో పలుచోట్ల పనులు ఆగిపోయాయి. 'భూములు పోయాయి, సాగు లేదు, పరిహారమూ రాలేదు' అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్లెయిమ్‌ల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితమయ్యారు. - మిగతా3లో



## ఇది యుద్ధాల కాలం కాదు

- చర్చలు, దౌత్యమే సమస్యల పరిష్కారానికి సరైన మార్గం
- యుద్ధాలు, ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం
- బల్గేరియా పర్యటనలో పలువురు ఉన్నత నాయకులతో సమావేశం
- భారత్-యూరోపియన్ యూనియన్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు అంగీకరించిన ఇరుదేశాలు

# రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన కూటమి అభ్యర్థులు ఏకగ్రీవం



- రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సానా సతీశ్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ, లింగమనేని రమేశ్
- నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటన
- రాష్ట్రం నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీకాగా ముగ్గురు టీడీపీ తరఫున, ఒకరు జనసేన తరఫున ఎన్నిక

**అమరావతి**

రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యులుగా సానా సతీశ్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ, లింగమనేని రమేశ్? ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో నలుగురూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ధ్రువీకరించింది. నాలుగు ఖాళీలకు నాలుగు నామినేషన్లే దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించింది. అనంతరం ఎన్నికైన సభ్యులకు ధ్రువపత్రాలు జారీ చేసింది. రాష్ట్రం నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీకాగా ముగ్గురు టీడీపీ తరఫున, ఒకరు జనసేన తరఫున ఎన్నికయ్యారు. ఏపీ నుంచి ఖాళీ అయిన 4 రాజ్యసభ స్థానాలకు కూటమి ఒప్పందం మేరకు 4 రాజ్యసభ స్థానాల్లో 1 జనసేన, 3 టీడీపీకి ఖరారైన సంగతి తెలిసిందే. రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ల - మిగతా3లో

## భారత్, అమెరికా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలు

- ట్రంప్ పోస్టుపై స్పందించిన మోదీ
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పోస్టుపై స్పందించిన ప్రధాని మోదీ
- భారత్-అమెరికా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని మోదీ వ్యాఖ్య



## ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత ఉన్నా

# అభివృద్ధి పథంలో భారత్

ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత ఉన్నప్పటికీ, భారత్ అభివృద్ధి పథంలో బలంగా ముందుకు సాగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వికసిత్ భారత్ అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాకారం చేయడానికి కేంద్రం, రాష్ట్రాలు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు యువత, మహిళల సాధికారత ఎంతో కీలకమన్న మోదీ, దేశ ప్రగతి ప్రస్థానంలో వారి భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని రాష్ట్రాలకు దిశానిర్దేశం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం దిల్లీలో జరిగింది. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశానికి పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రమంత్రులు హాజరయ్యారు. నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్, ఇతర సభ్యులు కూడా పాల్గొన్నారు. వికసిత్ భారత్ 2047 విజన్‌లో భాగంగా ప్రతి పౌరుడికి ప్రయోజనం చేకూరేలా సమగ్ర మానవాభివృద్ధిని సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేసుకునే దిశలో కేంద్ర, రాష్ట్రాల సమష్టి బాధ్యత మరింత పెరుగుతుందని తెలిపారు. వృద్ధి, ఎగుమతులకు కొత్త అవకాశాలను సృష్టించేందుకు వీలుగా భారత్ అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసిందని ప్రధాని గుర్తుచేశారు. ఈ ఒప్పందాలు దేశంలోని మీవీజులకు మంచి



అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పోటీతత్వాన్ని పెంచుకుంటూ గ్లోబల్ మార్కెట్లకు సిద్ధం కావడానికి తోడ్పడతాయని వివరించారు. మహిళలు తమ పూర్తి సామర్థ్యాన్ని వెలికితీసి, భారతదేశ అభివృద్ధి ప్రయాణాన్ని ముందుకు నడిపించేలా రాష్ట్రాలు వారి విద్య, నైపుణ్యాభివృద్ధి, భద్రత, సాధికారతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని మోదీ కోరారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో దేశ అభివృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి మనమంతా కలిసి పని చేస్తున్నామని, వికసిత్ భారత్ అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాకారం చేయడంలో కేంద్రం, రాష్ట్రాల సమష్టి కృషి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకోవడానికి, వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో కలిసి పనిచేయడానికి నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషించగలదని ఆయన తెలిపారు. ఈ మేరకు ప్రధాని ప్రసంగానికి సంబంధించిన వివరాలను నీతి ఆయోగ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

వికసిత్ భారత్ దార్శనికత దిశగా రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకోవడానికి, కలిసి పనిచేయడానికి వీలుగా, సహకారానికి ఒక వేదికగా నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషించగలదు. రాష్ట్రాల మధ్య పరస్పర చర్యలకు సహకారం, చర్చలు, పంచుకోవడం మార్గదర్శకంగా ఉండాలి. సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో, భారతదేశ అభివృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి మేమంతా కలిసి పనిచేస్తున్నాము.

దేశంలో యువత ఒక చారిత్రక అవకాశం అన్న మోదీ, వారిని ఎంతమాత్రం కోల్పోకూడదని అన్నారు. నాణ్యమైన విద్య, డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల ద్వారా భారతీయ యువతకు సరైన వాతావరణాన్ని సృష్టించడం మన ప్రాధాన్యంగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ వైపు ప్రయాణంలో సాధికారత సాధించిన యువతే ప్రధాన చోదక శక్తిగా ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మహిళా నేతృత్వంలోని అభివృద్ధే వికసిత్ భారత్ దార్శనికతకు మూలస్తంభం అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. వ్యవసాయం, స్టార్టప్‌లు, సైన్స్, ఇన్నోవేషన్ సహా అన్ని రంగాల్లో నారీ శక్తి తన వంతు కృషి చేస్తోందని ఆయన గుర్తు చేశారు.

# మధ్యవర్తిత్వం నాకు చాలా ఇష్టమైన విషయం

భారత న్యాయవ్యవస్థ మధ్యవర్తిత్వాన్ని కేవలం ఒక ప్రత్యామ్నాయంగానే కాకుండా, ఒక పటిష్టమైన వివాద పరిష్కార యంత్రాంగంగా ప్రోత్సహిస్తోందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. మధ్యవర్తిత్వం తనకు చాలా ఇష్టమైన విషయమని పేర్కొన్నారు. అందుకే సుప్రీంకోర్టు లీగల్ సర్వీస్ కమిటీ (ఎస్‌సీఎల్‌ఎస్‌సీ) శిక్షణ పొందిన మధ్యవర్తులతో ఒక పెద్ద బృందాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. లండన్‌లోని భారత హైకమిషన్ నిర్వహించిన ఒక ప్యానెల్ చర్చ సందర్భంగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

**‘దేశంలోని అందరికీ మధ్యవర్తిత్వం అంటే ఏంటో తెలుసు’**

భారతదేశంలోని ప్రతి పట్టణంలో, ప్రతి వీధిలోని ప్రజలకు మధ్యవర్తిత్వం అంటే ఏమిటో తెలుసని తాను గర్వంగా చెప్పగలనని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. అలాగే భారత్‌లో మధ్యవర్తిత్వం పరిణామ క్రమాన్ని, దాన్ని ప్రోత్సహించడంలో న్యాయవ్యవస్థ పాత్రను వివరించారు. మధ్యవర్తిత్వ చట్టం- 2023 అమల్లోకి రాకముందు న్యాయస్థానాలు మధ్యవర్తిత్వాన్ని ఒక పటిష్టమైన వివాద పరిష్కార యంత్రాంగంగా చురుకుగా ప్రోత్సహించాయని చెప్పారు. 2004లో హైకోర్టు న్యాయమూర్తిగా తన తొలి అనుభవాలను పంచుకున్నారు. ట్రయల్ కోర్టు, హైకోర్టు, సుప్రీం కోర్టు స్థాయిలలో మధ్యవర్తిత్వ కేంద్రాలు ఏర్పాటు చేయడాన్ని ఆయన ప్రముఖంగా గుర్తు చేశారు.

మధ్యవర్తిత్వ చట్టం- 2023 అనేది దశాబ్దాలుగా పరిణామం చెందిన చట్టబద్ధంగా, న్యాయబద్దంగా సృష్టించిన ఒక వ్యవస్థకు పరాకాష్టగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అభివర్ణించారు. ఈ క్రమంలో మధ్యవర్తిత్వ సామర్థ్యాన్ని



పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన న్యాయపరమైన కార్యక్రమాలను ప్రముఖంగా ప్రస్తావించారు. రాష్ట్ర న్యాయ అకాడమీల ద్వారా మధ్యవర్తులకు తప్పనిసరి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం, అలాగే పరస్పర అంగీకారంతో కూడిన వివాద పరిష్కార యంత్రాంగాలపై పౌరులకు అవగాహన కల్పించడంలో జాతీయ న్యాయ సేవల అథారిటీ, లోక్ అదాలత్‌ల పాత్రను ఆయన నొక్కి చెప్పారు. ఆర్బిట్రేషన్ కంటే మధ్యవర్తిత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలా అనే ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ రెండు యంత్రాంగాలకు న్యాయవ్యవస్థలో ముఖ్యమైన పాత్ర ఉందన్నారు.

**‘మధ్యవర్తిత్వం మంచిది, వేగవంతమైనది’**

“నేను ఆర్బిట్రేషన్‌ను నిరుత్సాహపరచను. దేశాల మధ్య పెరుగుతున్న వాణిజ్య సంబంధాలు అనివార్యంగా వివాదాలను సృష్టిస్తాయి. అయితే మధ్యవర్తిత్వం మంచిది, వేగవంతమైనది. వాణిజ్య సంబంధాలను కాపాడగల సామర్థ్యం ఉన్నందున అన్ని పక్షాలు మొదట మధ్యవర్తిత్వం ద్వారానే విభేదాలను పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలి. ఆర్బిట్రేషన్‌లో ఒక తీర్పు వెలువడిన వెంటనే తరచుగా తదుపరి వ్యాజ్యానికి నాంది పలుకుతుంది. మధ్యవర్తిత్వంలో ఒకసారి ప్రక్రియ విజయవంతంగా ముగిసిన తర్వాత అది వివాదానికి ముగింపు పలుకుతుంది. మధ్యవర్తిత్వానికి, ఆర్బిట్రేషన్‌కు మధ్య ఉన్న వ్యత్యాసం ఇదే.” అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.

**భారత హైకమిషన్‌లో చర్చ**

లండన్‌లోని భారత హైకమిషన్ బుధవారం ‘టెక్నాలజీ అండ్ ది ఫ్యూచర్ ఆఫ్ మీడియేషన్’ అనే అంశంపై ఒక ఉన్నత స్థాయి ప్యానెల్ చర్చను నిర్వహించింది. ఈ చర్చలో భారత్, యూకేలకు చెందిన ప్రముఖ న్యాయమూర్తులు, న్యాయ రంగ ప్రముఖులు హాజరయ్యారు. ఈ ప్యానెల్ చర్చలో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌తో పాటు యూకే సుప్రీంకోర్టు న్యాయమూర్తి లార్డ్ హ్యాంబ్లెన్ ఆఫ్ కెర్సీ కూడా పాల్గొన్నారు. ఇంగ్లాండ్ అండ్ వేల్స్ బార్ కౌన్సిల్ అధ్యక్షురాలు కిర్స్టీ బ్రిమెలో కేసీ, ఇంగ్లాండ్ అండ్ వేల్స్ లా సొసైటీ ఉపాధ్యక్షుడు బ్రెట్ డిక్సన్ సైతం ఈ చర్చకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లండన్‌లో భారత్ హై కమిషనర్ కుమారన్ పీ ప్రారంభోపన్యాసం చేశారు. సుప్రీంకోర్టు అడ్వకేట్ తన్వి దుబే ఈ చర్చకు మధ్యవర్తిత్వం వహించారు. గతంలోనూ ఓ కార్యక్రమంలో మధ్యవర్తిత్వం గురించి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. మధ్యవర్తిత్వ చట్టం బలహీనతకు సంకేతం కాదని, దాని అత్యున్నత పరిణామమని స్పష్టం చేశారు. కోర్టులు కేవలం విచారణకు మాత్రమే కాకుండా వివాద పరిష్కారాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ కేసులు తగ్గడంలో మధ్యవర్తిత్వం ప్రాముఖ్యతను తెలియజేశారు, సుప్రీంకోర్టు స్థాయిలో మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.

# ఇది యుద్ధాల కాలం కాదు

ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఉద్రిక్తతల పరిష్కారానికి చర్చలు, దౌత్యమే సరైన మార్గమని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పునరుద్ఘాటించారు. ‘ఇది యుద్ధాల యుగం కాదు’ అని ఆయన స్పష్టం చేశారు. యుద్ధాలు, ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. బల్గేరియా పర్యటనలో భాగంగా ఆ దేశ విదేశాంగ మంత్రి వెలిస్లావా పెట్రోవా-చమోవాతో సమావేశం అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రపంచం అత్యంత అస్థిర, అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొంటోందని ఆయన పేర్కొన్నారు.

ఒకవైపు యుద్ధాలు, మరోవైపు ఆర్థిక భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు, మహమ్మారి ప్రభావాలు, ఉగ్రవాద ముప్పులు ప్రపంచ వ్యవస్థను సవాలు చేస్తున్నాయని తెలిపారు. ప్రపంచ ఆర్థిక భద్రత, సముద్ర వాణిజ్య రక్షణ, గ్లోబల్ సౌత్ ప్రయోజనాలు, ఉగ్రవాద నిర్మూలనపై భారత్ స్పష్టమైన, దృఢమైన వైఖరిని ఆయన వెల్లడించారు.

**అధ్యక్షుడు, నాయకులతో సమావేశం**

ఈ సందర్భంగా బల్గేరియా అధ్యక్షుడు రూమెన్ రాదేవ్?తో సహా పలువురు ఉన్నత నాయకులతో జైశంకర్ సమావేశమయ్యారు?. ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యం, వాణిజ్య, పెట్టుబడి అవకాశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. భారత్ ఎల్లప్పుడూ గ్లోబల్ సౌత్ దేశాల సంక్షేమాన్ని కాంక్షిస్తోందని, ఆయా దేశాల ఇబ్బందులను అంతర్జాతీయ వేదికలపై నిరంతరం లేవనెత్తుతుందని చెప్పారు. ఇంధనం, ఆహారం, ఎరువుల సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటం ప్రపంచ దేశాల కనీస బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

“ఈ అంశాలన్నింటిపై భారతదేశానికి స్పష్టమైన వైఖరి ఉంది. ఇది యుద్ధాల యుగం కాదని మేము విశ్వసిస్తున్నాం. వివాదాలు, సంఘర్షణలకు చర్చలు, దౌత్యం మాత్రమే ఏకైక




పరిష్కారం. ఆర్థికపరమైన నష్టాలను తగ్గించాలంటే వాణిజ్య సరఫరా మరింత స్థిరంగా, వైవిధ్యభరితంగా మార్చుకోవాలి. సముద్ర వాణిజ్యానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటం అత్యంత ముఖ్యం.”

**మరింత బలోపేతంగా భాగస్వామ్యం**

కాగా భారత్?-బల్గేరియా సంబంధాలపై పూర్తి స్థాయిలో చర్చించినట్లు జైశంకర్ తెలిపారు. ముఖ్యంగా భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) చర్చలు, వ్యూహాత్మక, రక్షణ భాగస్వామ్యం, సమగ్ర మొబిలిటీ సహకార వ్యవస్థ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కొత్త సహకార అవకాశాలను అన్వేషించినట్లు వెల్లడించారు. భారత్-యూరోపియన్ యూనియన్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు పలు కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించేందుకు ఇరుదేశాలు అంగీకరించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఉగ్రవాదంపై జైశంకర్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఉగ్రవాదాన్ని ఏ రూపంలోనైనా, ఏ కారణంతోనైనా సమర్థించలేమని చెప్పారు. ఉగ్రవాద నిర్మూలన విషయంలో ప్రపంచ దేశాలన్నీ ఎటువంటి మినహాయింపులు లేకుండా ‘జీరో టాలరెన్స్’ విధానాన్ని అవలంబించాలన్నారు. ఈ విషయంలో భారత్, బల్గేరియా దేశాల మధ్య సంపూర్ణమైన ఒకే రకమైన దృక్పథం ఉందన్నారు.

ఇదిలా ఉండగా బల్గేరియా పర్యటన అనంతరం జైశంకర్ ఫిన్లాండ్‌కు వెళ్లనున్నారు. జూన్ 11న అక్కడ జరిగే 14 కుల్తారంటా చర్చల్లో ఆయన పాల్గొంటారు. ఈ ఏడాది ‘పరివర్తనలో ఉన్న ప్రపంచం - ప్రాంతీయ, స్థానిక దృక్పథాలు’ అనే అంశంపై ఈ చర్చలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఫిన్లాండ్ విదేశాంగ మంత్రితో పాటు పలువురు ఉన్నత నాయకులతో కూడా ఆయన సమావేశం కానున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**ఇండోనేసియా విదేశాంగ మంత్రితో చర్చలు**

ఇటీవల రక్షణ, భద్రత, సముద్రయానం, వాణిజ్యం, పెట్టుబడులు, ఆరోగ్యం, ఔషధాలు, ఆహార భద్రత, పర్యాటకం, విద్య సాంస్కృతిక సహకారం వంటి అంశాలపై ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనోతో విస్తృతమైన చర్చలు జరపనున్నానని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ వ్యాఖ్యానించారు. గతంలో తాను ఇండోనేసియా అధ్యక్షుడు అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను కలిసినప్పుడు బహుముఖ ద్వైపాక్షిక సంబంధాలను మరింత అభివృద్ధి చేయడంపై ఆయన అందించిన మార్గదర్శకత్వాన్ని ఎంతో విలువైనదిగా భావించానని చెప్పారు. ఆ పర్యటనలో ప్రధాని మోదీ, ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో మధ్య చాలా ఫలప్రదమైన చర్చలు జరిగాయని వెల్లడించారు.

## కాంగ్రెస్‌లో టీఎంసీ విలీన వార్తలు పూర్తిగా అవాస్తవం

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఆందోళనలు చేపట్టనున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ గురువారం ప్రకటించారు. ఇవి జూన్ నెలాఖరులో ప్రారంభమై, 2-3 నెలల పాటు దేశవ్యాప్తంగా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. అలాగే, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కానుందని వస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ పత్రాలను తిరస్కరించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇతర పార్టీల ఎంపీలతో రాజీనామా చేయించి బీజేపీలో చేర్చుకోవడం ‘సీటు దొంగతనం’ లాంటిదని విమర్శించారు. కాంగ్రెస్ కమిటీ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేణుగోపాల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. “ఈ రోజు జరిగిన సమావేశంలో మీనాక్షి నటరాజన్ రాజ్యసభ ఎన్నికల నామినేషన్ అంశంపై కూలంకషంగా చర్చించాం. రాజ్యసభలో మెజారిటీని సాధించడానికి వారు అనుసరిస్తున్న విధానం ఇది. ఇతర పార్టీల ఎంపీలతో రాజీనామా చేయించి, వారిని బీజేపీ ఎంపీలుగా మార్చుకుంటున్నారు. ఇది కేవలం ఓట్ల చోరీ మాత్రమే కాదు, ఏకంగా సీట్ల చోరీ. దీనిపై మేం న్యాయపరంగానూ, రాజకీయంగానూ పోరాడుతాం. అలాగే, దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై, ముఖ్యంగా ఆర్థిక సంక్షోభంపై కూడా మా సమావేశంలో చర్చించాం. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ గ్యాస్ ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు, కానీ ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదు. అలాగే, దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. ఎంఎస్‌ఎంఈ రంగం పూర్తిగా దెబ్బతింది. యువత తమ భవిష్యత్తు గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నారు.”

మరోవైపు ఝార్ఖండ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాత్రం బీజేపీ కార్పొరేట్ అభ్యర్థి నామినేషన్ పత్రాల్లో ఆయన పేరును సరిగా ప్రస్తావించకపోయినా రిటర్నింగ్? అధికారి ఆమోదించారని కె.సి.వేణుగోపాల్? గుర్తు చేశారు. అంతేకాదు, రెండు కాలమ్‌లు నింపకపోయినా, అది తప్పుల తడకగా ఉన్నా దాన్ని ఆమోదించారని ఆరోపించారు. ఎలాంటి కారణాలు లేకుండానే మధ్యప్రదేశ్‌లో మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను ఏకపక్షంగా తిరస్కరించారని మండిపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యం ఎంత దయనీయ స్థితిలో ఉందో ఇది చూస్తే అర్థమవుతుందని పేర్కొన్నారు. అయితే, ఈ అంశంపై సమావేశంలో లోతుగా చర్చించామన్నారు.

## ఓటు చోరీ.. ఇప్పుడు సీటు చోరీ



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. దేశాన్ని మోదీ సర్వనాశనం చేశారని చెప్పారు. ఆయన పాలనలో అన్ని వర్గాలకు కష్టాలే మిగులుతున్నాయని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని మోదీ సర్కార్ ఖూనీ చేస్తోందని చెప్పారు. అలాగే, కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి మీనాక్షీ నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురైన విషయంపై రాహుల్ స్పందిస్తూ.. “ఓటు చోరీ, సర్కార్ చోరీ తర్వాత బీజేపీ-ఈసీ జుగల్‌బందీ, సీటు చోరీతో పోటీ మొదలుకాకముందే ముగించేసింది. ఇటీవలి రాజ్యసభ ఎన్నికల్లో ఏం జరిగిందో చూడండి. కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ ప్రతి పత్రాన్ని సమర్పించారు. పెండింగ్ కేసులు లేవు. బీజేపీ చేసిన చిన్న అభ్యంతరం ఆధారంగా ఈసీ ఆమె నామినేషన్‌ను రద్దు చేసింది. బీజేపీ మద్దతు ఉన్న స్వతంత్ర అభ్యర్థి పరిమల్ నత్వానీ దరఖాస్తు పత్రంలో తన పేరునే తప్పుగా రాశారు. తప్పనిసరిగా వెల్లడించాల్సిన ఎన్నో వివరాలు ఇవ్వలేదు. వాటన్నింటినీ సరిచేసుకునేందుకు ఈసీ ఆయనకు గడువు పొడిగించింది. ఒకరిని కనీసం విచారణ కూడా లేకుండానే అనర్హురాలిగా ప్రకటించారు. మరొకరికి మాత్రం నిబంధనలు పాటించకపోయినా ప్రోత్సాహం లభించింది. కాంగ్రెస్ నేతలు కలుస్తామని చెప్పినప్పుడు ఈసీ మొదట మమ్మల్ని తప్పించుకునే ప్రయత్నం చేసింది. చివరకు సమావేశం జరిగినప్పుడు, వారు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇలాంటివి ఇంకా ఎక్కువగా కనిపిస్తాయి. ఎందుకంటే బీజేపీకి ఎన్నికల్లో గెలవడం కంటే, ఎన్నికల ప్రక్రియను తమకు అనుకూలంగా మార్చుకోవడం చాలా సులభం” అని అన్నారు.

## ‘భారత్, అమెరికా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలు’

భారత రాజకీయ చరిత్రలో వరుసగా ఎన్నికై అత్యధిక కాలం ప్రధానమంత్రిగా కొనసాగుతున్న నాయకుడిగా రికార్డు సృష్టించిన ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచవ్యాప్తంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? పంపిన అభినందన సందేశానికి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారత్-అమెరికా మధ్య ఉన్న సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కలిసి పనిచేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

**ట్రంప్‌నకు మోదీ ధన్యవాదాలు**

సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించిన ప్రధాని మోదీ, ట్రంప్ పంపిన శుభాకాంక్షలకు ధన్యవాదాలు తెలిపారు. భారత్-అమెరికా సంబంధాలు ఇరు దేశాలకు మాత్రమే కాకుండా ప్రపంచ శ్రేయస్సుకు కూడా కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించి, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లేందుకు కలిసి పనిచేయాలని మోదీ ఆకాంక్షించారు.

**ఇథియోపియా ప్రధానికి మోదీ కృతజ్ఞతలు**

ఇథియోపియా ప్రధానమంత్రి అబియ్ అహ్మద్ అలీ పంపిన శుభాకాంక్షలకూ మోదీ స్పందించారు. గత ఏడాది ఇథియోపియాలో జరిగిన సమావేశాన్ని గుర్తు చేసుకుంటూ, రెండు దేశాల మధ్య సన్నిహిత సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. భారత్, ఇథియోపియా ప్రజలతో పాటు గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని మోదీ పేర్కొన్నారు. అబియ్ అహ్మద్ అలీ తన సందేశంలో మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ, మూడు వరుస ప్రజాస్వామ్య ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొందిన నాయకుడిగా ఆయన ప్రత్యేక స్థానం సంపాదించారని అన్నారు. పేదరిక నిర్మూలన, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల విస్తరణ, భారీ స్థాయి మౌలిక వసతుల అభివృద్ధిలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను కొనియాడారు.

**టిమ్ కుక్ ప్రత్యేక సందేశం**

యాపిల్ సంస్థ సీఈఓ టిమ్? కుక్? కూడా ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. భారత చరిత్రలో ఎన్నికైన ప్రధానిగా అత్యధిక కాలం కొనసాగుతున్న నాయకుడిగా నిలవడం విశేషమని పేర్కొన్నారు. అలాగే ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధికి మోదీ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని ప్రశంసించారు. ప్రజల జీవితాలను మెరుగుపరిచే కొత్త ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడంలో భారత ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని టిమ్ కుక్ అభిప్రాయపడ్డారు.

**మాల్దీవుల అధ్యక్షుడి శుభాకాంక్షలు**

మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు కూడా ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మోదీ ఆయనకు ధన్యవాదాలు తెలుపుతూ, భారత్-మాల్దీవుల సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. ముయిజ్జు తన సందేశంలో పరస్పర గౌరవం, సార్వభౌమ సమానత్వం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగా భారత్‌తో సహకారాన్ని మరింత విస్తరించాలని మాల్దీవులు కోరుకుంటున్నట్లు తెలిపారు.

## కోటరీ దోపిడి.. జగన్ షాక్

**విజయవాడ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాంలో జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఒక కోటరీ ఉండేది. జగన్ సైతం వారినే నమ్మేవారు. వారు కూడా ఆర్థికంగా బలపడ్డారు. అయితే ఇప్పుడు అలా చుట్టూ ఉన్న నేతల అవినీతి బయటపడుతోంది. తనకు తెలియకుండా ఇంత అవినీతి చేశారా అన్నట్టు.. ఒక్కో లెక్క బయటకు వస్తోంది.. దీంతో ప్యాలెస్ లోపల తీవ్ర అప నమ్మకం, నిశ్శబ్దం కనిపిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. తన పేరుతో దోపిడీ చేసి.. తనకు మాత్రం సగం కూడా ఇవ్వలేదని అంతిమ లబ్ధిదారుడు బాధపడుతున్నారట. కేవలం ఒకరు ఎంత పోగేసుకున్నారో.. ప్రత్యేక దర్యాప్తు బృందం లెక్కలు చెప్పడంతో తాడేపల్లి కోటరిలో ప్రకంపనలు రేగినట్లు తెలుస్తోంది . ఒకప్పుడు జగన్ చుట్టూ ఉంటూ.. పార్టీతో పాటు ప్రభుత్వ నిర్ణయాలను శాసించిన ఈ కోటరి పూర్తిగా చెల్లాచెదురయ్యింది. అయితే ఈ కోటరిలో క్రియాశీలక పాత్ర పోషించిన విజయసాయిరెడ్డి ముందుగానే బయటకు వెళ్లిపోయారు. అలా అనేదానికంటే జగన్మోహన్ రెడ్డి ఆయనను పక్కన పడేశారుఅధికారం కోల్పోయిన తర్వాత విజయసాయిరెడ్డి విషయంలో జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వైరల్ అయ్యాయి. సాయి అన్నకు వయసు అయిపోయింది అంటూ తేల్చి చెప్పి ఆస్థానంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని తెచ్చి పెట్టారు. అయితే చెవిరెడ్డి సైతం జగన్మోహన్ రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో వందల కోట్లు వెనుకేసుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. మద్యం కుంభకోణం దర్యాప్తు తర్వాత చెవిరెడ్డి సంపాదన బయటకు రావడంతో జగన్మోహన్ రెడ్డి సైతం ఆశ్చర్యపోయారట. అందుకే ఇటీవల చెవిరెడ్డి విషయంలో కూడా జగన్మోహన్ రెడ్డి అనుమానిస్తున్నారట. అనవసరంగా చెవిరెడ్డిని తీసుకొచ్చి విజయసాయిరెడ్డిని వదులుకున్నానని బాధపడుతున్నారట జగన్మోహన్ రెడ్డి.

## కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రాల మధ్య అనారోగ్యకర పోటీ వద్దని సూచించారు. మౌలిక వసతులు, స్థిరమైన విధానాలపై దృష్టి పెట్టాలని ఆయా రాష్ట్రాలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ఇళ్లు, తాగునీరు, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ సహా 7 ప్రాథమిక అవసరాలు కల్పించడమే ఏపీ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు.

**'ప్రాజెక్ట్ సంజీవని' అమలు..**

సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న 10శాతం మంది.. వెనుకబడిన 20శాతం మందిని ఆదుకునేలా వినూత్న 'పీ4-వీధిఖ 10-20' కార్యక్రమం తీసుకువచ్చినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఏపీలో నివారణ ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ హెల్త్ రికార్డుల కోసం 'ప్రాజెక్ట్ సంజీవని' అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేసేలా ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తున్నట్లు వివరించారు.

**సంతానోత్పత్తి రేటు తగ్గడంపై ఆందోళన..**

ఏపీలో సంతానోత్పత్తి రేటు 1.5శాతం కంటే తగ్గడంపై సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మానవ వనరుల కొరత, వృద్ధాప్య సమస్యలను అధిగమించేందుకు ఏపీలో కొత్త 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకువస్తామని వివరించారు. వికసిత్ భారత్ 2047 సాధన కోసం కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన కూటమి అభ్యర్థులు ఏకగ్రీవం

-మొదటిపేజీ తరువాయి

స్వీకరణ గడువు సోమవారంతో ముగిసింది. మంగళవారం నామినేషన్ల పరిశీలన, బుధవారం ఉపసంహరణకు చివరి తేదిగా గడువు పెట్టారు. చివరికి నాలుగు ఖాళీలకు నాలుగు నామినేషన్లే దాఖలవడంతో నేడు (గురువారం) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటించింది.

**పార్టీకి అండగా నిలిచిన భాష్యం రామకృష్ణ**

విద్యావేత్త, భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి అన్ని విధాలా అండగా నిలిచారు. 2024లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పార్టీ సంస్థాగత నిర్మాణం, శిక్షణ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. 2024 ఎన్నికల్లో గుంటూరు లోక్‌సభ టికెట్ ఆశించినా వివిధ కారణాలతో ఆయనకు దక్కలేదు. అయినప్పటికీ పార్టీని వీడకుండా సేవలందిస్తున్నారు. తాజాగా కూటమి టీడీపీ రాజ్యసభ సీటును భాష్యం రామకృష్ణకు కేటాయించింది.

**సానా సతీశ్‌కు మరో అవకాశం**

కాకినాడకు చెందిన సానా సతీశ్ 2024 ఎన్నికల్లో లోక్‌సభ టికెట్ ఆశించినా రాలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 2024 డిసెంబరులో మోపిదేవి వెంకటరమణారావు రాజీనామాతో జరిగిన రాజ్యసభ ఉప ఎన్నికలో సతీశ్ ఎన్నికయ్యారు. ఏడాదిన్నర మాత్రమే ఎంపీగా ఉన్నందున, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని మరోసారి అవకాశం ఇచ్చారు.

**ఆ ఉద్దేశంతో చింతకాయల విజయ్‌కు**

బీసీ సామాజికవర్గానికి అవకాశం ఇవ్వడంతో పాటు యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అధిష్ఠానం చింతకాయల విజయ్‌ను ఎంపిక చేసింది. విజయ్ తండ్రి అయ్యన్నపాత్రుడు శాసనసభాపతిగా ఉన్నా, టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో విజయ్ పార్టీకి చేసిన సేవలు ఆయన ఎంపికకు కలిసొచ్చాయి. 2024 ఎన్నికల్లో అనకాపల్లి లోక్‌సభ టికెట్ ఆశించినా అప్పటి రాజకీయ సమీకరణాల వల్ల దక్కలేదు. తన కుమారుడికి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని అయ్యన్నపాత్రుడు ఈసారి గట్టిగా కోరడంతో ఆ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని విజయ్‌కు ఛాన్స్ ఇచ్చారు.

**పవన్ ఆలోచనలకు ఆకర్షితులైన లింగమనేని రమేశ్**

జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేశ్ పేరు పార్టీ అధిష్ఠనం ఎంపిక చేసింది. లింగమనేనికి పార్టీతో 2015 నుంచి అనుబంధం ఉందని పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలనే పవన్ ఆలోచనలకు లింగమనేని ఆకర్షితులయ్యారన్నారు. 2019 ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వచ్చినా లింగమనేని, పవన్ వెంటే ఉన్నారని గుర్తు చేశారు. ఓర్పుతో ఉన్నవారికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించామన్నారు. నేతల కులమతాలు పట్టించుకోకుండా అవకాశం కల్పించామని తెలిపారు. ఇదే సూత్రాన్ని రాజ్యసభ అభ్యర్థి ఎంపికలోనూ పవన్ అనుసరించారని హరిప్రసాద్ స్పష్టం చేశారు.

# ఏపీకి 30 వేల కోట్ల ప్రాజెక్టు...

**విజయవాడ :** ఏపీకి మరో భారీ ప్రాజెక్టు రానుందా అంటే అవుననే వినిపిస్తోంది. తమిళనాడులోని తూత్తుకుడిలో మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని భావించిన మజ్‌గావ్ డాక్ లిమిటెడ్ ఇప్పుడు ఏపీవైపు దృష్టి సారించినట్లు సమాచారం. తూత్తుకుడి ప్రాజెక్టు కోసం తమిళనాడు ప్రభుత్వంతో ఒప్పందం కూడా కుదుర్చుకుంది. అయితే ఆ తర్వాత తమిళనాడు సర్కారు నుంచి సరైన స్పందన లేకపోవటంతో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.ఏపీలో రూ.29 వేల కోట్లు పెట్టుబడులు పెట్టే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాబోతోందా అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. మనదేశంలోనే ప్రముఖ నౌకా నిర్మాణ సంస్థ మజ్‌గావ్ డాక్ లిమిటెడ్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళికలు రచిస్తోంది. తమిళనాడులోని తూత్తుకుడిలో మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్ ఏర్పాటు కోసం ఆ రాష్ట్రానికి గతంలో ప్రతిపాదనలు చేసింది ఎండీఎల్. అయితే దీనిపై తమిళనాడు ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవటంతో.. ఇప్పుడు ఏపీవైపు దృష్టి సారించినట్లు వార్తలు వస్తున్నాయి. తూత్తుకుడిలో మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్ ప్రాజెక్టు కోసం 2025 సెప్టెంబర్ నెలలో మజ్‌గావ్ డాక్ లిమిటెడ్ తమిళనాడు ప్రభుత్వంతో ఒక ఒప్పందం చేసుకుంది.అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసిక ఫలితాల సమీక్షా సమావేశంలో బోర్డు ఆమోదం తర్వాత, ఈ ప్రాజెక్ట్ కోసం రూ.15 వేలకోట్ల నుంచి రూ.18 వేలకోట్ల వరకూ పెట్టుబడులు పెడతామని ఎండీఎల్ సంస్థ ప్రకటించింది.3,00,000 ఆచి సామర్థ్యంతో.. అతిపెద్ద ముడి చమురు రవాణా నౌకల అవసరాలను తీర్చే ఉద్దేశంతో.. 1,050 ఎకరాల విస్తీర్ణంలో గ్రీన్ ఫీల్డ్ షిప్ యార్డ్‌ను పది నుంచి 12 ఏళ్లలో అభివృద్ధి చేసే ప్రణాళికకు ఆమోదం తెలిపింది.అయితే వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ఈ క్లస్టర్ ప్రాజెక్టు కోసం తమిళనాడు ప్రభుత్వం ఒక విదేశీ కంపెనీని తీసుకువచ్చిందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మజ్‌గావ్ డాక్ లిమిటెడ్ తనకు ఉన్న



ప్రత్యా?మ్నాయ మార్గాలపై దృష్టి పెట్టినట్లు సమాచారం. ఈ క్రమంలోనేఆంధ్రప్రదేశ్‌లో భారీ నౌకా నిర్మాణ క్లస్టర్ ఏర్పాటు కోసం రూ.29,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టాలని ఎండీఎల్ యోచిస్తోంది. ఇందులో భాగంగా సాధ్యాసాధ్యాలపై అధ్యయనం జరిపేందుకు ఎండీఎల్ బృందం త్వరలోనే ఏపీలో పర్యటించనున్నట్లు సమాచారం.

**ఏం జరిగిందంటే..**

2025 సెప్టెంబర్ 19న.. తూర్పు తీర ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు మజ్‌గావ్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ ఎంవోయూ చేసుకుంది. తూత్తుకుడిలో గ్రీన్ ఫీల్డ్ షిప్ యార్డులు ఏర్పాటు చేసేందుకు ఎండీఎల్‌తో పాటుగా కొచ్చిన్ షిప్ యార్డు కూడా తమిళనాడు ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. రెండూ కలిసి రూ.30 వేలకోట్లు పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. ఇక గతేడాది నవంబర్ నెలలో జరిగిన బోర్డు సమావేశంలో తూత్తుకుడిలో రూ.15000 వేలకోట్లు నుంచి రూ.18 వేలకోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎండీఎల్ ప్రకటించింది. అప్పటి నుంచి స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేసేందుకు తమిళనాడు ప్రభుత్వం నుంచి ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్ కోసం ఎదురుచూస్తోంద గతేడాది ఆఖర్లో జరిగిన తమిళనాడు రైజింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కాంక్లేవ్‌లోతి అనే విదేశీ కంపెనీ తూత్తుకుడిలో షిప్ యార్డ్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. అలాగే తమిళనాడు ప్రభుత్వంతో ఎక్స్ క్లూజివ్ బిజినెస్ కోపరేషన్ అగ్రిమెంట్ కూడా కుదుర్చుకుంది. దీంతో మజ్‌గావ్ డాక్ ప్రత్యామ్నాయంగా ఏపీవైపు దృష్టి సారించినట్లు సమాచారం.

## చంద్రబాబే పోలీస్.. చంద్రబాబే లాయర్

**తాడేపల్లి:** డీఎస్సీ పరీక్ష పేపర్ తయారీ దగ్గరి నుంచి.. ఫలితాల వెల్లడిదాకా ప్రతీ దశలోనూ నిబంధలను మీరి ప్రవర్తించారని.. ఇక్కడే అవకతవకలు జరిగాయని స్పష్టమవుతోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు. మెగా డీఎస్సీ స్కామ్‌పై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నారాయన. డీఎస్సీ మాత్రమే కాదు, ఏ పరీక్షకైనా పేపర్ తయారీ, ప్రశ్నలు అప్‌లోడ్ చేయడం, డిజిటల్ నిర్వహణ ఇవన్నీకూడా అత్యంత గోప్యంగా జరగాలి. కానీ ఈ ప్రభుత్వంలో ఆ రహస్య ప్రక్రియకు పూర్తిగా తూట్లు పొడిచారు. డీఎస్సీ క్వశ్చన్ పేపర్లను తయారు చేస్తుంది. పరీక్ష నిర్వహణను డీఎస్సీ కన్వీనర్ చూస్తారు. కాని ఈ చంద్రబాబు ప్రభుత్వం ఆ కన్వీనర్‌ను పక్కనపెట్టి, క్వశ్చన్ పేపర్ల తయారీ.. నిర్వహణ, ఈ రెండు కీలక బాధ్యతలను కూడా ాజజు=ు డైరెక్టర్‌కు అప్పగించింది. డీఎస్సీ పరీక్షల్లో పారదర్శకతను దెబ్బతీసింది, అక్రమాలకు ఉద్దేశపూర్వకంగానే ఆజ్యం పోసింది. ఇక్కడ నుంచే మొదలైంది స్కెచ్.. రహస్యంగా జరగాల్సిన ప్రశ్నాపత్రం తయారీ, అప్‌లోడింగ్ పని పనిని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో చేయించారు. ఎక్కడైనా పరీక్షల ఫలితాలను పారదర్శకంగా ప్రకటిస్తారు. కానీ బాబు పెట్టిన డీఎస్సీ మాత్రం ఎక్కడా డిస్‌ప్లే లేదు. సెలెక్టెడ్ అభ్యర్థులకు మాత్రమే మెసేజ్‌లు పంపారు. మార్కులు, కటాఫ్, ర్యాంకులు ఎక్కడా డిస్‌ప్లే చేయలేదు. ఆన్‌లైన్ పేరుతో మొత్తం ప్రక్రియ సెంట్రలైజ్ చేశారు. 1:1 రేషియోలో కాల్ లెటర్లు పంపారు.. .. నవీన్ అనే వ్యక్తి మెరిట్ సాధించాడు. అతను సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు రాలేదని ఉద్యోగం ఇవ్వలేదట. మెరిట్ లిస్టులో పేరు తీసేసి, ఆ కేండిడేట్ డేటాను మాయం చేసి, కాల్‌లెటర్ ఇవ్వనప్పుడు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఎలా వస్తాడు?. నిజంగా మెరిట్ వస్తే ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదు. తప్పు జరగకపోతే నవీన్ డేటా ఎందుకు తొలగించారు. అంటే తప్పు జరిగినట్లు ఒప్పుకున్నట్లే కదా. మీరు చెప్పేవి కాకమ్మ కబుర్లు కావా? అందుకే కదా అతను కోర్టుకు పోయింది?. ఒక కేండిడేట్‌కు ఫస్ట్ ర్యాంకు వస్తే, అందులోనూ గవర్నమెంట్ టీచర్ ఉద్యోగం వస్తే, సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు రాడా?. మీరు ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నారు. చంద్రబాబు చెబుతున్న కారణాలు హాస్యాస్పదంగా ఉన్నాయి. పేపర్ లీక్ దాచిపెట్టడానికి నానా అగచాట్లు పడుతున్నారు. పేపర్ తయారీలో ఎవరెవరు ఉన్నారు? డిజిటల్ యాక్సిస్ ఎవరి చేతుల్లో ఉంది. పేపర్ ఎంత మందికి లీక్ అయింది.. ఎంత ముడుపులు చేతులు మారాయి? ఇవి తేలాలి కదా?. అన్నీ తేలాలి. ఇలాంటి తప్పులు ఇంకెన్నో, అందుకే మేం సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తున్నాం.రాష్ట్రంలో చంద్రబాబు పోలీస్.. ఆయనే లాయర్. అధికారం మీదే.. అధికారులు రిపోర్ట్ చేసేది మీకే. అధికారంలో ఉన్నది ఆయనే.. ఇక నిజాలు ఎలా బయటకు వస్తాయి? న్యాయం ఎలా జరుగుతుంది?. రాష్ట్రంలో వ్యవస్థల మీద ఎవరికైనా నమ్మకం ఉందా?. అందుకే సీబీఐ విచారణ కోరుతున్నాం. చంద్రబాబు కొడుకు విద్యాశాఖ మంత్రి కాబట్టే థర్డ్ పార్టీ ఏజెన్సీ వస్తేనే నిజాలు బయటకు వస్తాయి అని వైఎస్ జగన్ అన్నారు.

## క్షేత్రస్థాయిలో 'అలసత్వ' అడ్డంకులు



-మొదటిపేజీ తరువాయి

వైఎస్సార్ కడప జిల్లాలోని చాపాడు మండలం పిచ్చపాడు వద్ద ప్యాకేజీ-6 పరిధిలో రూ.8.05 కోట్ల విలువైన 17.94 హెక్టార్ల భూసేకరణ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇక్కడ ఎన్‌హెచ్- 40 వద్ద ప్రతిపాదించిన 'డబుల్-ట్రాంపెట్ ఇంటర్ ఛేంజ్'కు వ్యతిరేకంగా రైతులు కోర్టుకు వెళ్లడంతో 2023 నుంచి స్టే ఉంది. ఫిబ్రవరి 24న హైకోర్టు ఎన్‌హెచ్‌ఏఐకి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. మార్చి 7న 3జీ అవార్డు ఆమోదాన్ని భూసేకరణ అధికారికి పంపినా, మూడు నెలలుగా చాపాడు తహసీల్దార్ కార్యాలయంలో దస్త్రాలు కదలడం లేదు. దీంతో పనులకు అంతరాయం కలుగుతోంది.

**చొరవ కొరవడిన యంత్రాంగం**

వేముల మండలం వేల్పుల గ్రామ పరిధిలో ప్యాకేజీ- 4,5 కింద 32.66 హెక్టార్ల భూమిని సేకరించాలి. ఏప్రిల్ 7న విచారణ పూర్తయినా 3జీ అవార్డు సాధనలో అధికారులు చొరవ చూపడం లేదు. ప్యాకేజీ- 5 పరిధిలోని తిప్పలూరులో 6.92 హెక్టార్లకు 3ఈ నోటీసులు ఇచ్చి వదిలేశారు.

**పరిహారంలోనూ జాప్యం**

పోరుమామిళ్ల మండల పరిధిలో ప్యాకేజీ- 8 కింద నిర్మించనున్న డబుల్ - ట్రాంపెట్ ఇంటర్ ఛేంజ్ వద్ద భూసేకరణ ఆగింది. క్లెయిమ్‌ల సేకరణ, పరిహారం చెల్లింపులో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. బొప్పాపురంలో 25, చెన్నారెడ్డిపేటలో 91 క్లెయిమ్‌లు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి.

# వామపక్షాల దారెటు...

**విజయవాడ :** తెలుగు రాష్ట్రాల్లో వామపక్ష భావజాలం కాస్తా పక్కదారి పట్టినట్టు కనిపిస్తోంది. మొన్నటి ప్రొఫెసర్ నాగేశ్వర్ ఎపిసోడ్లో కూడా ఇది స్పష్టమైంది. ఇప్పుడు తాజాగా విశాఖపట్నంలో వామపక్షాల నేతలు వ్యవహరించిన తీరు అభ్యంతరకరంగా ఉంది. రాజకీయ ప్రేరేపితం అన్నట్టు వారి ప్రవర్తన ఉంది. కూటమి వచ్చిన తర్వాత వామపక్షాలతో పాటు ప్రజా సంఘాలకు కొంత స్వేచ్ఛ వచ్చిన మాట వాస్తవం. ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో కనీసం నోరు తెరవ లేకపోయారు వామపక్షాల నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు. అంతలా ఉక్కు పాదం మోపారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఇప్పుడు కూటమి వచ్చిన తర్వాత స్వేచ్ఛ ఇస్తే.. మరోలా మాట్లాడుతున్నారు. లేనిపోని వివాదాలు తెచ్చుకుంటున్నారు. తెలంగాణలో కేసీఆర్, ఏపీలో జగన్మోహన్ రెడ్డి వామపక్షాలను ఎంతలా చూశారో అందరికీ తెలిసిన విషయమే.. ఇప్పుడు వారిద్దరి పార్టీలకు మైలేజ్ వచ్చేందుకు ఇదే వామపక్షాల నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు ప్రయత్నిస్తుండటం మాత్రం విమర్శలకు తావిస్తోంది.వామపక్షాలతో పాటు ప్రజా సంఘాలు అంటే ముందుగా



గుర్తొచ్చేది సమస్యల పరిష్కారం. కార్మికులతో పాటు ఉద్యోగులు వామపక్షాలను ఆశ్రయిస్తారు. ఎందుకంటే వారు పోరాటం చేస్తే ఏదో ఒక సమస్యకు పరిష్కార మార్గం దొరుకుతుందన్న ఆశ. అయితే ఇప్పుడు వామపక్షాలతో పాటు ప్రజా సంఘాలు రాజకీయ ప్రేరేపితం అనే చట్రంలో చిక్కుకుంటున్నాయి. లేనిపోని వివాదాలకు అవకాశం కల్పిస్తున్నాయి. సమస్యలకు పరిష్కారం మరిచి.. మరింత జఠిలం చేస్తున్నాయి. తాజాగా విశాఖ స్టీల్ ప్లాంట్ ఘటనకు సంబంధించి.. బాధితుల పరామర్శకు వెళ్లిన.. బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చిన మంత్రి లోకేష్ పై నిలదీసినంత పని చేశారు. ఆయన సైతం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ.. చనిపోయింది మీ కుటుంబాలు వారు కాదు కదా? బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు అంటూ.. విరుచుకు పడే దాకా పరిస్థితి వచ్చింది.ఇప్పుడు అనవసరంగా విశాఖకు చెందిన వామపక్షాల నేతలు ట్రోల్ అవుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అంశం తెరపైకి వచ్చింది. నాడు జగన్ సర్కార్ నోరు తెరవలేదు. కనీసం ప్రైవేటీకరణను నిలువరించే ప్రయత్నం చేయలేదు. ఎప్పుడైతే బిజెపితో టిడిపి, జనసేనకు పొత్తు కుదిరిందో.. నాటి నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం యూటర్న్ తీసుకుంది. ప్రైవేటీకరణ ఆగింది. 13 వేల కోట్ల రూపాయల ప్యాకేజీ సమకూరింది. వైసీపీ హయాంలో కొందరు వామపక్షాల నేతలు చెట్టాపట్టాలు వేసుకుని తిరిగారు వైసీపీ నేతలతో. కానీ ఇప్పుడు మాత్రం బాధ్యతగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. స్టీల్ ప్లాంట్ అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తుంది. కేంద్ర ఉక్కు శాఖ పర్యవేక్షిస్తుంది. మానవతా దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చింది. అయితే ఇప్పుడు వైసీపీ ట్రాప్ లో పడి వామపక్షాల నేతలు సమస్యలకు పరిష్కారం చూపించాల్సింది పోయి? తామే సమస్యలను సృష్టిస్తున్నారు. వారికి ఉన్న మంచి పేరును చెడగొట్టుకుంటున్నారు

# కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యం




**ముత్తుకూరులో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం**

**హోళగుంద/ఆస్పరి, జూన్ 11, ప్రజా జ్యోతి న్యూస్ -** ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా గురువారం ఆస్పరి మండల పరిధిలోని ముత్తుకూరు గ్రామంలో విస్తృత అవగాహన కార్యక్రమం మరియు ఇంటెన్సిఫైడ్ లెప్రసీ సర్వే ను నిర్వహించారు. ఈ సందర్భంగా అస్పరి మండల సింగిల్ విండో డైరెక్టర్ ముత్తుకూరు మల్లికార్జున మాట్లాడుతూ.. ఆలూరు తెదేపా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు కుష్టు వ్యాధి నిర్మూలనపై గ్రామంలో విస్తృత అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు.కుష్టు వ్యాధి అనేది పూర్తిగా నయం చేయగల వ్యాధి అని, దీనిపై ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు.వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలి. గ్రామీణ ప్రాంతాల్లో కుష్టు వ్యాధిపై ఉన్న భయాలను, అపోహలను తొలగించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు.వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి సరైన వైద్యం అందించడం ద్వారా శాశ్వత వైకల్యాలు రాకుండా కాపాడుకోవచ్చని ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు వివరించారు.

**ఇంటింటా సర్వే -- విస్తృత అవగాహన**

ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించారు. ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణోపాయాలు మరియు అందుబాటులో ఉన్న ఉచిత చికిత్సా విధానాల గురించి క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు సైతం ఈ సర్వేలో ఉత్సాహంగా పాల్గొని, వైద్యుల సూచనలను, సలహాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే ధ్యేయంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసా గుతాయని అధికారులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు వెంకటేశ్వర్లు (ఎంపీహెచ్వో), లక్ష్మీకాంతమ్మ (పీహె చ్ఎన్), భాష మరియు రమణమ్మ (సూపర్వైజర్లు), హుస్సేన్ (సీహెచ్ఓ).ఆరోగ్య శాఖ సిబ్బంది మద్దిలేటమ్మ, సునీత, వాణిశ్రీ, ఆశా వర్కర్లు మరియు వార్డు వర్కర్లు,ఐటీడీపీ నాయ కులు జితేంద్ర కుమార్,బూత్ ఇంచార్జ్ వీరనాయుడు, సీనియర్ నాయకులు వడ్డే పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోడపాటి త్రిమూర్తులు కుటుంబానికి అండగా చంద్రన్న భీమా

-- ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా వెన్నా శివ ఆధ్వర్యంలో చెక్ అందజేత


--మచ్చా నాగుకు రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

--ఎమ్మెల్యే సత్యప్రభ,వెన్నా శివకు బాధిత కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు




**కాకినాడ జిల్లా జూన్ 11(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఒకప్పుడు కేవలం రూ.100 ప్రీమియంతో తీసుకున్న చంద్రన్న భీమా నేడు ఓ నిరుపేద కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసాగా నిలిచింది.శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు బోడపాటి చంటి సోదరుడు త్రిమూర్తులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా,ఆయన కుటుంబానికి చంద్రన్న భీమా ద్వారా మంజూరైన రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి టిడిపి కార్యాలయంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా శివ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అందజేశారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ కేవలం రూ.100తో తీసుకున్న చంద్రన్న భీమా నేడు ఆ కుటుంబానికి పెద్ద అండగా నిలిచిందని,ఇలాంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద మచ్చా నాగుకు మంజూరైన చెక్కును కూడా ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా చంద్రన్న బీమా ద్వారా రూ.5 లక్షల సాయం అందడంతో బాధిత కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు,ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు,సహకరించిన రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు,కంచిబోయిన శ్రీను, కొయ్య రమణ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సమస్యలను పరిష్కరించండి

**ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి**

**మంత్రి నిమ్మల రామానాయుడుకు వెంకట శివప్రసాద్ వినతి**

**హోళగుంద, జూన్ 11,ప్రజా జ్యోతి న్యూస్ -** ఆలూరు నియోజకవర్గ పరిధిలోని రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, ఆలూరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సహకరించాలని ఎల్ఎల్సి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు.గురువారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మిక్కిలినేని ఆలూరు నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులు, డిస్ట్రిబ్యూటరీ కాలువల పరిస్థితిని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడుతూ చివరి ఆయకట్టు రైతులకు కూడా సకాలంలో సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెనుకబడిన ఆలూరు నియోజకవర్గాన్ని జలవనరుల పరంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక నిధులు, పనులను మంజూరు చేయాలని కోరారు.డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ విన్నపంపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,త్వరలోనే అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు మిక్కిలినేని వెంకట శివప్రసాద్ తెలిపారు.

## పోలవరంనిర్వాసితుల సమస్యల పరిష్కారం లేకుండా!..

**గ్రామాలను ఖాళీ చేయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం!..**

**ఆదివాసీ గిరిజన సంఘంరాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు!..**



**వి.ఆర్.పురం,రంపచోడవరం జూన్11(ప్రజాజ్యోతిప్రతినిధి)** వి.ఆర్.పురం, కూనవరం మండలాల్లోని 41.15 కాంటూర్ పరిధిలో ఉన్న గ్రామాలను ఖాళీ చేయించాలని అధికారులు ఒత్తిడి తీసుకురావడం,గ్రామసభలు నిర్వహించడం పద్ధతి కాదని ఆదివాసిగిరిజన సంఘంరాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, తీవ్రంగా ఖండించారు.?ఇప్పటికే ఏర్పాటుచేసిన నిర్వాసిత కాలనీలలో కనీసవసతులు లేవు, నిర్వాసితులకు కేటాయించిన భూమిసాగుకు అనుకూలంగా లేదు,ఆర్.ఓ.ఎఫ్.ఆర్,పట్టా భూములకు పరిహారం చెల్లించలేదు,భూమికి భూమి కేటాయింపులో తీవ్రజాప్యం జరుగుతోందని ఆరోపించారు. ఇన్నిఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను,కాలనీలకు వెళ్ళిన తర్వాత పరిష్కరిస్తామని అధికారులు మాయమాటలు చెప్పడంవిడ్డురంగా నిర్వాసితులను మోసం చేయడమేనని,విమర్శించారు. ముఖ్యంగా, గ్రామసభలు నిర్వహించేటప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధులకు,పీసా,సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యవహరించడం చట్టవిరుద్ధంమని,తక్షణమే జిల్లా కలెక్టర్ మరియు పోలవరం అడ్మినిస్ట్రేటర్ స్పందించి, నిర్వాసితుల సమస్యల పరిష్కారంపై ప్రజాప్రతినిధులు, రాజకీయపార్టీలు,ఆదివాసి సంఘాలతో తక్షణమే చర్చలు జరపాలని, అయన డిమాండ్ చేశారు. అన్నీమౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాతే తదుపరి చర్యలు చేపటా ్టలని,ప్రభుత్వంఈవిషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, లేనిపక్షంలో పోలవరం నిర్వాసితులంతా కలిసి అధికారులు గ్రామాల్లోకి వస్తే అడ్డుకునెందుకు వెనుకా డమని అయన హెచ్చరించారు.

## ప్రయాణికుల శుభవార్త!..

**ఏ.పి.ఎస్,ఆర్టీసీ అధికారి వై సత్యనారాయణ!..**



**వి.ఆర్.పురం,జూన్11(ప్రజాజ్యోతి ప్రతినిది)** విలీన మండలాల ప్రయాణికుల కోసం ఏ.పీ. ఎస్. ఆర్టీసీ" రాజమహేంద్రవరం" భద్రాచలం" మధ్యనూతన సర్వీసును ప్రారంభిం చిందని"ఆర్టీసీ" అధి కారి వై సత్యనారాయణ, వివరిం చారు.గురువారం వివరాలతో కూడిన "ప్రెస్ నోట్" విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈబస్సు ప్రతి రోజు ఉదయం9 గంటలకు రాజమహేంద్రవరంలో బయలుదేరి చింతూరు, కూనవరం మీదుగా భద్రాచలం చేరుతుందనితెలిపారు.అలాగే ఉదయం 4:30 గంటలకు సర్వీస్ కు ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.తిరుగు ప్రయాణంలో ఉదయం11:45 కు, సాయంత్రం 4:30 గంటలకు భద్రాచలం నుండి రాజమహేంద్రవరం కు బస్ సర్వీస్ లు ఉంటాయని తెలిపారు.ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్.ఎం.పి వైద్యశాలను ఆకస్మిక తనిఖీలు

**డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ మల్లేష్**




**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జూన్ 11** మండల కేంద్రంలో ఉన్న ఆర్.ఎం.పి వైద్యశాలలను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే అన్ని నియోజకవర్గాలలో ఆర్.ఎం.పి వైద్యశాలలను తనిఖీ చేపట్టాలని జిల్లా డీఎం హెచ్ ఓ ఇచ్చిన ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలో ఉన్న బ్రహ్మంగారిమఠం బి. కోడూరు మైదుకూరు ప్రాంతాలలో ఆర్.ఎం.పి వైద్యశాలలను తనిఖీ చేశారు వారి వద్ద ఉన్న మందులను పరిశీలించి పబ్లిక్ లో డాక్టర్ అనే పేరును వాడరాదని ఆర్.ఎం.పి గా వైద్యంచేసేవారు వారి పేరు వెనుక డిగ్రీ పట్టాలను మెన్షన్ చేసుకోవాలని ప్రజలకు వైద్య సేవలు మాత్రమే అందించాలని వారికి ఇంజక్షన్లు సెలైన్ బాటిల్లు యాక్సిడెంట్ కేసులు వంటి వాటికి ఆర్ఎంపి వైద్యాధికారులు ట్రీట్మెంట్ ఇవ్వొద్దని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు స్థానికంగా ఉండే మరియు సీరియస్ కేసులు అయితే పొద్దుటూరు కడప వంటి కేంద్రాలకుపంపించే విధంగా చూడాలని ఆర్.ఎం.పి వైద్యులకు సూచనలు చేశారు.

## హోళగుంద నూతన ఎంపీడీవోగా సయ్యద్.ఉమర్ బాధ్యతల స్వీకరణ



**హోళగుంద, జూన్ 11, ప్రజా జ్యోతి న్యూస్ -** హోళగుంద మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా సయ్యద్ ఉమర్ గురువారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన పి.విజయలలిత గత నెల 31న పదవీ విరమణ పొందారు. ఈ నేపథ్యంలో ఆమె స్థానంలో సయ్యద్ ఉమర్ నియమితులయ్యారు.సయ్యద్ ఉమర్ ఇదివరకు ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో పరిపాలనా అధికారి (ఏ ఓ)గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి లభించడంతో, హోళగుంద మండల అభివృద్ధి అధికారిగా నియమితులయ్యారు గురువారం.బాధ్యతలు స్వీకరించిన అనంతరం సయ్యద్ ఉమర్ మాట్లాడుతూ. మండల పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, ప్రజాప్రతినిధులు, సిబ్బంది సమన్వయంతో హోళగుంద మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలియజేశారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో సయ్యద్.ఉమర్ కు కార్యాలయ సిబ్బంది,పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎటపాకలో భారీగా గంజాయి గుట్టురట్టు!

ఒడిశా నుంచి రాజస్థాన్‌కు తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు
116 కిలోల మాదకద్రవ్యం, కారు, బైక్ స్వాధీనం.. విలువ రూ.5.60 లక్షలు
ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్.. మరో ముగ్గురు పరారీ
చింతూరు ఏఎస్పీ పర్యవేక్షణలో దర్యాప్తు మాదకద్రవ్యాల
అక్రమ రవాణాపై కఠిన చర్యలు: సీఐ వి. కృష్ణ





**ఎటపాక, జూన్ 11 (ప్రజాజ్యోతి):** ఎటపాక పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ మొత్తంలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఒడిశా నుంచి తెలంగాణ మీదుగా రాజస్థాన్‌కు రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, మరో ముగ్గురు పరారయ్యారు. వారి వద్ద నుంచి రూ.5.60 లక్షల విలువైన 116 కిలోల గంజాయితో పాటు ఒక కారు, ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ వి. కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం, ఎటపాక మండల పరిధిలోని పురుషోత్తపట్నం గ్రామ శివారులో బుధవారం సాయంత్రం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో ఈ గంజాయి పట్టుబడింది. ఎటపాక సీఐ వి. కృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ గొర్రె నాగేశ్వర్, ఎస్సై జి. అప్పలరాజు ఆధ్వర్యంలో పోలీసులు అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేయగా నాలుగు జనపనార సంచుల్లో దాచిన 116 కిలోల గంజాయి బయటపడింది. గంజాయి రవాణాకు ఉపయోగించిన టాటా మాంజా కారు, హోండా యునికార్న్ మోటార్ సైకిల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒడిశా రాష్ట్రం మల్కానగిరి జిల్లా బాపనపల్లి మండలానికి చెందిన అపూర్బ మిర్ధ, పిజుస్ మండల్‌ను అరెస్ట్ చేశారు. ముఠాలోని మరో ముగ్గురు నిందితులు పోలీసులను గమనించి పరారైనట్లు తెలిపారు. వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నిందితులపై మాదకద్రవ్యాల నిరోధక చట్టంలోని సెక్షన్లు 8(సి), 20(బి)(ఐఐ)(సి) కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ వి. కృష్ణ మాట్లాడుతూ, గంజాయి వినియోగాన్ని గుర్తించేందుకు నిర్వహించే పరీక్షల ద్వారా గతంలో మాదకద్రవ్యాలు సేవించిన విషయాన్ని శాస్త్రీయంగా నిర్ధారించవచ్చని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చింతూరు ఏఎస్పీ బి. హేమంత్ పర్యవేక్షణలో కేసుపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోంది. గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

# కార్యకర్తలే పార్టీకి బలం ఎమ్మెల్యే ఎంజీ ఆర్





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో క్యాడర్ మీటింగ్ నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ కార్యకర్తలే పార్టీ బలానికి మూలస్తంభాలు ఎమ్మెల్యే ఎంజీఆర్ గురువారం పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్యాడర్ మీటింగ్‌లో శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలం అని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేయడంతో పాటు, పార్టీ సిద్ధాం తాలను విస్తృతంగా ప్రజలకు చేర్చాలని సూచించారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల కృషి వలననే భవి ష్యత్తులో పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. అలాగే, నాయకత్వంపై విశ్వాసం ఉంచుకుని సమిష్టిగా ముందుకు సాగితే పార్టీకి విజయాలు ఖాయం అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంచే విధంగా వ్యవహరించాలని సూచించారు. "ప్రజల మద్దతే పార్టీకి ప్రాణం... కార్యకర్తలే ఆ బలానికి ఆధారం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మేయర్ నివాసం ముందు రోడ్డు ఆక్రమణ తొలగింపు







**కడప, ప్రజాజ్యోతి జూన్ 11:** కడప నగరపాలక సంస్థ పరిధిలోని 47వ డివిజన్ అక్కయాపల్లి ప్రాంతంలో మాజీ మేయర్ నివాసం ముందు రహదారిపై ఆక్రమణలు, ఎత్తుపల్లాలు ఏర్పాటు చేయ డం వల్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో, ప్రజా రహదారులు మరియు ఇతర ప్రజా ఆస్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలనే ఉద్దేశంతో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర సంబంధిత ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజా రవాణాకు అంతరాయం కలిగిస్తున్న రహదారి ఆక్రమణలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించగా, రోడ్డుపై ఉన్న ఆక్రమణలను తొలగించారు. ఈ చర్య పూర్తిగా ప్రజల ఫిర్యాదులు, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టినదేనని, ఇందులో ఎటువంటి రాజకీయ కక్షసాధింపు ఉద్దేశం లేదని అడిషనల్ కమిషనర్ స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న రాజకీయ ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు. ప్రజా రహదారులు, ప్రభుత్వ స్థలాలు మరియు ఇతర ప్రజా ఆస్తులను ఆక్రమించకుండా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రోడ్లపై అక్రమ నిర్మాణాలు లేదా ఆక్రమణలు చేపట్టరాదని సూచిస్తూ, ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ విధమైన ఆక్రమణలపైనా నగరపాలక సంస్థ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు కొనసాగిస్తుందని తెలిపారు.

# ప్రమాదకర విద్యుత్ స్తంభం స్థానంలో నూతన స్తంభం ఏర్పాటు

కన్నాపురం గ్రామస్తుల సమస్యకు పరిష్కారం
విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కణితి మధు



**ఎటపాక, జూన్ 11 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని కన్నాపురం గ్రామంలో శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం స్థానంలో నూతన విద్యుత్ స్తంభాన్ని విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న పాత విద్యుత్ స్తంభం ఎప్పుడైనా కూలిపోయే పరిస్థితిలో ఉండటంతో గ్రామస్తులు తమ సమస్యను తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు, లక్ష్మీపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉండేటి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వారు వెంటనే స్పందించి సంబంధిత విద్యుత్ శాఖ సహాయ ఇంజినీర్‌కు సమాచారం అందించారు. దీంతో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు గురువారం కన్నాపురం గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యను పరిష్కరించారు. సమస్య పరిష్కారానికి సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు కణితి మధు, ఉండేటి రమేష్‌తో పాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సవలం రమేష్, ఇరప చంద్రయ్య, ఇరప రమేష్, కారం నాగరాజు, ప్రసాద్, సవలం నారాయణ, శ్రీను, నాగేష్, వెంకయ్య తదితరులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మత్తులు



**హోళగుంద, జూన్ 11, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలోని స్థానిక ఎస్సీ కాలనీలో నీటి పైప్‌లైన్ లీకేజీ కావడంతో కాలనీవాసులు తాగునీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యను గుర్తించిన వెంటనే టిడిపి సీనియర్ నాయకుడు మల్లికార్జున, యువ నాయకులు చిదానంద తదితరులు గురువారం త్వరితగతిన స్పందించి, పైప్‌లైన్ మరమ్మతు పనులను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు, తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యంకోబ, చంద్ర, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు

పట్టణంలో పర్యటించిన కమిషనర్ హాసిని





**బాపట్ల జూన్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వర్షాల నేపథ్యంలో పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ ఎం. హాసిని సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఆకస్మి కంగా కురిసిన వర్షం అనం తరం పట్టణంలోని పలు ప్రాం తాల్లో ఆమె పర్యటించి పరిస్థి తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎక్కడా నీటి నిల్వలు ఏర్పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కరించే విధంగా మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అనంతరం కమిషనర్ స్థానిక అన్న క్యాంటీన్‌ను సందర్శించి అక్కడ అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు క్యాంటీన్ పరిసరాల్లో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పట్టణ పారిశుధ్యం, ప్రజా సేవల నాణ్యత విషయంలో రాజీ ఉండదని కమిషనర్ హాసిని స్పష్టం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# వరదలతో వేదన.. శాశ్వత పరిష్కారం కోరిన గన్నేరుకొయ్యపాడు ప్రజలు

## ప్రతి ఏటా ముంపే ముంపు.. ఎత్తైన ప్రాంతంలో పునరావాసం కల్పించాలని డిమాండ్

## వరదలతో ఉపాధి కోల్పోతున్నాం.. గన్నేరుకొయ్యపాడు ఎస్సీ కాలనీవాసుల వినతి

## గోదావరి ఉప్పొంగితే ఎస్సీ కాలనీవాసుల గడ్డు పరిస్థితి

## వరద బాధితుల ర్యాలీ.. సచివాలయంలో వినతిపత్రం సమర్పణ







**ఎటపాక, జూన్ 11 (ప్రజాజ్యోతి):** ప్రతి ఏటా గోదావరి వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వరద బాధల నుంచి శాశ్వత విముక్తి కల్పించాలని ఎటపాక మండలం గౌరీదేవిపేట పంచాయతీ పరిధిలోని గన్నేరుకొయ్యపాడు ఎస్సీ కాలనీవాసులు కోరారు. గురువారం గన్నేరుకొయ్యపాడు ఎస్సీ కాలనీ నుంచి గౌరీదేవిపేట సచివాలయం వరకు ర్యాలీ నిర్వహించి తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, సుమారు 100 ఇళ్లు వరద ప్రభావానికి గురవుతున్నాయని తెలిపారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 60 అడుగులకు చేరుకుంటే తమ కాలనీలు నీటమునిగిపోతున్నాయని, ఇళ్ల చుట్టూ నీరు చేరడంతో ఉపాధి పనులకు వెళ్లే పరిస్థితి కూడా ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలి పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు వరదల సమయంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ తగిన పరిహారం అందలేదని పేర్కొన్నారు. గత ఏడాది నాలుగు సార్లు వరదలు ఇళ్లను చుట్టుముట్టినా ఎటువంటి సహాయం అందలేదని వారు తెలిపారు. ఈ ఏడాది పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో మరింత వరద ముప్పు ఉంటుందనే భయంతో ముందస్తుగా సచివాలయానికి వచ్చి వినతి పత్రం అందజేస్తున్నామని చెప్పారు. రెండు ఎస్సీ కాలనీల ప్రజలకు ఎత్తైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కేటాయించి పక్కా గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కాలనీవాసులు వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, సచివాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. సమస్యను ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి ద్వారా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి రమేష్, దారా సూరిబాబు, తాళ్లూరి రమేష్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, దారా రవి, వాసు, కమల, రమణ, సోములమ్మ, లక్ష్మి, వెంకటరమణ, కుమారి, నాగమణి, వెంకటదాసు, మాజీ సర్పంచ్ ఉలవల శివ కనకరాజు, ఉపసర్పంచ్ నరసింహారావు, చంద్రు రాజా, భద్రరావు, బొమ్మగాని శ్రీను తదితర గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామంలో చెత్త సేకరణ పై వచ్చే ఐ వి ఆర్ ఎస్ కాల్స్ కు ప్రజలు స్పందించాలి

**ప్రజలు చెత్తను పంచాయతీ చెత్తబండి లోనే వేయాలి"**

**పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్**



**హోళగుంద,జూన్ 11, ప్రజా జ్యోతి న్యూస్ –** చెత్త సేకరణ పై ప్రభుత్వం ద్వారా వచ్చే ఐ వి ఆర్ ఎస్ కాల్స్ కు ప్రజలు స్పందించి తమ అభిప్రాయాలు తెలపాలని గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ అన్నారు. ప్రజలు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో పడవేయకుండా పంచాయతీకి చెందిన చెత్త బండిలోనే వేయాలని సూచించారు.పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని అన్నారు..ఇందులో భాగంగా ఐవిఆర్ఎస్ కాల్స్ వచ్చినప్పుడు గ్రామంలో చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు 1. నొక్కాలని, వారంలో కనీసం రెండు మూడు రోజులు చెత్త బండి మీ ఇంటి వద్దకు వస్తుందా అనే ప్రశ్నకు 1 నొక్కి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని,ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే రోగాల బారి నుండి దూరంగా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు తమ ఇంటి ఆవరణం చెత్త పడేయ కుండా పంచా యతీకి చెందిన చెత్త బండిలో చెత్తను వేయాలని అన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్త,నీరు నిల్వ ఉంటే దోమల వ్యాప్తి పెరిగి వ్యాధు లకు కారణమవుతాయని, మురు గునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచు కోవాలని అన్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే పంచాయతీ అధికారులను సంప్రదించాలని వెంటనే పారిశుధ్య సిబ్బందితో సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలించారు.

# ప్రైవేటు గోడౌన్ వద్దు -- శాశ్వత ప్రభుత్వ మద్యం గోడౌన్ నిర్మించాలి

## హమాలీలకు మరుగుదొడ్లు, ఆరోగ్య భద్రతా సౌకర్యాలు కల్పించాలి

## ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు వినతి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ





**మదనపల్లి జూన్ 11 ప్రజా జ్యోతి** మదనపల్లి ప్రాంతంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రైవేటు మద్యం గోడౌన్‌లో కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల హమాలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం మదనపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు శాశ్వత ప్రభుత్వ మద్యం గోడౌన్ నిర్మించాలని కోరుతూ హమాలీలతో కలిసి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రైవేటు గోడౌన్ నిర్వహణ అత్యంత అధ్వాన్నంగా ఉందని, గోడౌన్‌లో పేరుకుపోయిన దుమ్ము, ధూళి కారణంగా హమాలీలు డస్ట్ అలర్జీ, శ్వాసకోశ సమస్యలు మరియు ఇతర ఆరోగ్య ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. రోజూ కష్టపడి పని చేసే కార్మికులకు కనీసం తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు వంటి ప్రాథమిక సౌకర్యాలు కూడా లేకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వానికి భారీ ఆదాయం తెచ్చిపెడుతున్న మద్యం శాఖలో పనిచేస్తున్న హమాలీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడం బాధాకరమన్నారు. కార్మికుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సౌకర్యాలతో కూడిన శాశ్వత ప్రభుత్వ మద్యం గోడౌన్‌ను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే గోడౌన్‌లో పనిచేస్తున్న హమాలీలకు మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగునీరు, విశ్రాంతి గది, భద్రతా పరికరాలు, వైద్య సౌకర్యాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి కార్మిక హక్కులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీలు నరేష్ సుబ్రహ్మణ్యం, నరసింహ, బాలాజీ నాయక్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు

# కదిరి శాసనసభ్యులు కందికుంట ప్రసాద్ గారిని ఘనంగా శాలువ కప్పి సత్కరించిన

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్ బాషా



**రాయచోటి జూన్ 11 ప్రజా జ్యోతి** 12 వ తేదీన జూన్ కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతి నందు ఉదయం 10 గంటలకు జరుగుతున్న బహిరంగ సభకు మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గం ద్వారా భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కుటుంబ సభ్యులు బయలుదేరుతున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్బాషా తెలిపారు. ఏర్పాట్ల పరిశీలనకు ముఖ్యఅతిథిగా కదిరి శాసనసభ్యులు కందికుంట ప్రసాద్ సమీక్షించి మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు మండల అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జీలు బూత్ ఇన్చార్జీలు మహిళా నాయకురాళ్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చకపోతే ఉద్యమం తప్పదు హెచ్చరించిన ఏపీ జేఏసి



**రాయచోటి జూన్ 11 ప్రజా జ్యోతి** ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమవుతామని ఏపీ జేఏసీ అమరావతి నేతలు హెచ్చరించారు.రాయచోటిలోని ఎన్జీవో హోంలో గురువారం జరిగిన ఉద్యోగుల సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను రెండేళ్లు గడుస్తున్నా అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.**ప్రధాన డిమాండ్లు:**

- పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించి ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలి
- పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీ, ఎస్ఎల్ బకాయిలను వెంటనే చెల్లించాలి
- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి
- రిటైర్డ్ ఉద్యోగులకు క్వాంటమ్ ఆఫ్ పెన్షన్‌ను పునరుద్ధరించాలి
- మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ అమలు చేయాలి
- ఉద్యోగుల బకాయిలను పేస్లిప్‌లో స్పష్టంగా చూపించాలి
- ఐదు రోజుల పని విధానాన్ని వెంటనే అమలు చేయాలిజిల్లా అధ్యక్షుడు నరసింహ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగులందరూ కలిసి పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.సమావేశంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని ప్రభుత్వ వైఖరిపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

# వీరూ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా కత్తిపూడి జట్టు

--విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన వెన్నా శివ,మేడిశెట్టి బాబీ



**కాకినాడ జిల్లా జూన్ 11(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కత్తిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో స్వర్గీయ వెలుగుల వీరేంద్ర జ్ఞాపకార్థం కత్తిపూడి క్రికెట్ ప్లేయర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరూ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 30 జట్లు పాల్గొనగా,ఫైనల్ మ్యాచ్‌లో కత్తిపూడి జట్టు తాటిపర్తి జట్టుతో తలపడింది. ఉత్కంఠభరితంగా సాగిన పోటీలో కత్తిపూడి జట్టు విజేతగా నిలవగా,తాటిపర్తి జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలు,రన్నరప్ జట్లకు ట్రోఫీలు,నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ,ఐకమత్య భావన,పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల్లో రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తుని జోన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం,కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,మాజీ ఎంపీటీసిలు సాదనాల లక్ష్మిబాబు,కంచిబోయిన శ్రీను,కత్తిపూడి టౌన్ టీడీపీ అధ్యక్షులు కేళంగి జన,కొయ్యా రమణ,వెలుగుల దివాణం,సయ్యద్ గఫూర్,సైతిని సాయిరాం తదితరులు పాల్గొన్నారు. కత్తిపూడి యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మండల స్థాయి యోగా ఎంపికలు ఘనంగా నిర్వహణ

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండలం స్థాయిలో నిర్వహించిన పాఠశాల విద్యార్థుల యోగా సెలక్షన్స్ (ఎంపికలు) గురువారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ఎన్. సెలాట్ రాజు జేఎన్‌టీయూకే యోగా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధ , మరియు జీఎస్‌డబ్ల్యూ అధికారి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ ఎంపికల పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొని, తమ యోగాసన నైపుణ్యాలను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనను యోగా ఇన్‌స్ట్రక్టర్లు ఎం.వి. సత్యనారాయణ, సత్యప్రియ, ఆర్. పద్మప్రియ, మరియు ఎన్. గణేష్ గోవిందు క్షుణ్ణంగా పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు.

**బహుమతుల ప్రధానం**

పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు, అలాగే ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులందరికీ ఎంపీడీవో ఎన్. సెలాట్ రాజు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే యోగాను అలవరచుకోవడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఏకాగ్రత పెరుగుతుందని పేర్కొన్నారు.



**యోగా ట్రైనర్‌కు అభినందనలు**

ప్రతిరోజూ యోగా శిక్షణకు క్రమం తప్పకుండా హాజరైన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మరియు ఇతరులకు అద్భుతమైన శిక్షణను అందించిన ప్రముఖ యోగా ట్రైనర్ జ్యోతుల నాగేశ్వరరావు ఎంపీడీవో మరియు ఇతర అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో యోగా పట్ల అవగాహన పెంచుతున్న ఆయన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# (ఎస్ఐఆర్) పై రాజకీయ పార్టీల ప్రతినిధుల తో తహసిల్దార్ బాలకిషన్ ప్రత్యేక సమావేశం..






**కంబదూరు జూన్ 11:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పై ఆల్ పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో , బూత్ లెవెల్ ఏజెంట్ ల తో స్థానిక తహసీల్దార్ బాలకిషన్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఓటరు జాబితా లో 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఓటర్ మ్యాపింగ్ చేయించే లా చూడాలని ఆయన సూచించారు. గ్రామాల్లో ఉన్న ప్రతి కుటుంబంలో ,18 సంవత్సరాలు నిండి ఉన్న యువతీ యువకులు తప్పనిసరిగా ఓటు హక్కును పొందాలని ఆయన పేర్కొన్నారు.రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసే అవకాశం ఒక్క ఓటు కే దక్కిందని ,కనుక వజ్రాయుధమైన ఓటును ,జాబితాలో ఉందా, లేదనేది సరి చూసుకోవాలన్నారు.జూన్ 15 నుంచి జూలై 14 వరకు జరుగనున్న ఇంటింటా ఓటరు సవరణ కార్యక్రమం లో పాల్గొని, ఓటు వినియయం పట్ల అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. ఓటరు జాబితా లో తప్పులు ఉంటే తమ దృష్టి కి తెస్తే , వాటిని సరి దిద్ది , తుది జాబితా ను వెల్లడిస్తామని ఆయన చెప్పారు.. ఈ సమావేశంలో రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు,బూత్ లెవెల్ ఏజెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల కర్రిగూడ గిరిజన గ్రామంలో లంగుపర్తి





**ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని మంజు భార్గవి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు. రోగులకు వైద్య పరీక్షలు.ఉచిత మందులు పంపిణీ.**

**అనంతగిరి మండలం. జూన్ 11.** ప్రజాజ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. గిరిజన ప్రజల ఆరోగ్య కష్టాలను చిన్నతనము నుండి కళ్లారా చూసిన గిరిజన బిడ్డ.గిరిజన వైద్యురాలు మంజు భార్గవి లంగుపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నేటి వరకు గిరిజన ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ వైద్య ఆరోగ్య సూచనలు. సలహాలు ఇస్తూ మారుమూల గిరిజన గ్రామాలలో తరచూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సిబ్బందితో కలిసి సేవలందిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గుమ్మ పంచాయతీ పరిధి కర్రిగూడ గ్రామంలో గురువారం నాడు లంగుపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి మంజు భార్గవిఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలో గల 41 మంది గిరిజనులకు బి.పి.షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రత్యేకంగా మూర్ఛ వ్యాధి రోగికి క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గర్భాశయం క్యాన్సర్ నివారణకు లంగపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నాడు హెచ్. పి.వి వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని బాధ్యతలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారిని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం గనుక ప్రజలు ఎటువంటి రోగాల బారిన పడకుండా గ్రామాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచనలు అందజేశారు. ఎటువంటి రహదారి సౌకర్యం లేని కర్రి గూడగ్రామానికి 9. కిలోమీటర్ల కాలినడకన వెళ్లి వైద్య బృందం సేవలందించడం లంగుపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చరిత్రలో ఇంతవరకు జరగలేదని డాక్టర్ మంజు భార్గవి వైద్య బృందం మారుమూల గ్రామాలకు కాలినడకన వెళ్లి గిరిజన రోగులకు ఆప్యాయతంగా పలకరిస్తూ సేవలందిస్తుండటంతో స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. దట్టమైన కొండ కోనల మధ్య కర్రిగూడ గ్రామానికి నడిచి వెళ్తున్న వైద్యాధికారిణి మంజు భార్గవి. వైద్య బృందం ఫోటోలను చూడొచ్చు.

# పాఠశాలల్లో శుభ్రత,త్రాగునీటి సదుపాయాలపై ఎమ్మెల్యే సత్యప్రభ సమీక్ష

**--నాలుగు మండలాల ఎంఈఓలకు కీలక ఆదేశాలు**

**కాకినాడ జిల్లా జూన్ 11(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం,పెదశంకర్లపూడి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నియోజకవర్గానికి చెందిన నాలుగు మండలాల ఎంఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పాఠశాలలు పునఃప్రారంభం నేపథ్యంలో విద్యార్థులకు ఎటువంటి ఇ బ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశించారు.పాఠశాలల్లో త్రాగునీటి సదుపాయం, టాయిలెట్ల పరిశుభ్రతపై ప్రత్యే క దృష్టి పెట్టాలని సూచిం చారు.మౌలిక వసతులు సమర్థ వంతంగా ఉండేలా విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ప ర్యవేక్షించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం,శుభ్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు వి రాజబాబు,ఎం అబ్బాయి తదితరులు పాల్గొన్నారు



# కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసింది-పెదిరెడ్ల సురేష్

**-- దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో జరిగే ర్యాలీని విజయవంతం చేయాలని సురేష్ పిలుపు**



**కాకినాడ జిల్లా జూన్ 11(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు"కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న భారీ ర్యాలీని విజయవంతం చేయాలని రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రెటరీ,తొండంగి మాజీ సర్పంచ్ పెదిరెడ్ల సురేష్ పిలుపు నిచ్చారు.శుక్రవారం ఉదయం 9:30 గంటలకు తుని రాజా గ్రౌండ్ నుంచి ప్రారంభమయ్యే ఈ ర్యాలీ మెయిన్ రోడ్ మీదుగా ఎమ్మార్వో కార్యాలయం వరకు కొనసాగనుంది.పెద్ద ఎత్తున పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతు విభాగ ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసి,వెన్నుపోటు పొడిచిందని తీవ్రంగా విమర్శించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టే విధంగా పాలన సాగుతోందని ఆరోపించారు.ప్రజల సమస్యలను విస్మరించి రైతులు,కూలీలు,సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆయన మండిపడ్డారు.ఈ పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెదిరెడ్ల సురేష్ పిలుపునిచ్చారు.

# ప్రత్తిపాడులో ఘోర రోడ్డు ప్రమాదం-మహిళ దుర్మరణం



**కాకినాడ జిల్లా జూన్ 11(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం సంతోషిమాత ఆలయం సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ దుర్మరణం చెందింది.ఎస్సై లక్ష్మీకాంతం తెలిపిన వివరాల ప్రకారం కరప మండలం నడకుదురు గ్రామానికి చెందిన భార్యాభర్తలు చిన ఏలూరు గ్రామంలో పొలం పనులు చూసుకుని మోటార్‌సైకిల్‌పై ప్రత్తిపాడు వైపు వస్తున్నారు.ఈ క్రమంలో సంతోషిమాత ఆలయం వద్ద రహదారి దాటుతుండగా వెనుక నుంచి వచ్చిన దొడ్ల డెయిరీకి చెందిన పాల ట్యాంకర్ వారి బైక్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న మహిళ కిందపడిపోగా,అదే సమయంలో ట్యాంకర్ ఆమె తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది.మృతురాలిని బొడ్డు పద్మావతి (51), కొప్పుల వెలమ,నడకుదురు గ్రామం,కరప మండలం వాసిగా గుర్తించారు.ఈ ప్రమాద ఘటనలో ఆమె భర్త స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.సమాచారం అందుకున్న ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గంజాయి వ్యాపారంపై ఉక్కుపాదం

**పి ఐ టి - ఎన్ డి పి ఎస్ చట్టం కింద మహిళ నిర్బంధం**



**బాపట్ల జూన్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ హెచ్చరించారు. చీరాల మండలం పేరాలకు చెందిన మర్రి అలియాస్ ఇట్టా పరమేశ్వరి (36) పలుమార్లు గంజాయి కేసుల్లో పట్టుబడినప్పటికీ తన ప్రవర్తన మార్చుకోకుండా అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆమెపై పి ఐ టి - ఎన్ డి పి ఎస్చట్టాన్ని ప్రయోగించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించినట్లు తెలిపారు.ఆమెపై చీరాల వన్‌టౌన్, టూటౌన్ పోలీస్ స్టేషన్లలో ఐదు గంజాయి కేసులు నమోదయ్యాయని, గతంలో హెచ్చరించినప్పటికీ అక్రమ కార్యకలాపాలు కొనసాగించినందున ప్రభుత్వం నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జిల్లాను గంజాయి రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఎస్పీ పేర్కొన్నారు. గంజాయి కేసుల్లో గతంలో పట్టుబడిన వారి కదలికలపై నిఘా ఉంచామని, ఎవరైనా గంజాయి అక్రమ రవాణా లేదా విక్రయాలకు పాల్పడితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

# ఎస్. ఐ.ఆర్ ప్రక్రియ పై బూత్ స్థాయి నాయకులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- ఓటర్ల జాబితాలో ఏవైనా అక్రమాలు జరిగితే నాయకులు వెంటనే స్పందించాలి
- నేడు జరగబోయే వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి - ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు అత్యంత విలువైనది
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ప్రతీ కార్యకర్త క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి
- ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ - ఎస్. ఐ.ఆర్ ప్రక్రియలో ప్రతీ ఒక్క కార్యకర్త అప్రమత్తంగా ఉండాలి
- కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళాలి - ఎమ్మెల్సీ కుంభ రవిబాబు - బోగస్ ఓట్లను తొలగించే ప్రక్రియలో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొనాలి - వైఎస్సార్సీపీ మద్దతుదారుల ఓట్లను అన్యాయంగా తొలగిస్తే అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలి - సూపర్ సిక్స్ అంటూ ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి - వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) దుంపల రామారావు

**పాతపట్నం , ప్రజాజ్యోతి న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో ఎస్. ఐ.ఆర్ , కూటమి ప్రభుత్వం వెన్నుపోటు దినం పై మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో సమగ్ర అవగాహన సదస్సుని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు పాలవలస విక్రాంత్ ,కుంభ రవిబాబు , వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) దుంపల రామారావు , వైసిపి కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ఎస్. ఐ.ఆర్ ప్రక్రియ పై బూత్ లెవెల్ నాయకులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫారం ల సమర్పణ , ఆన్లైన్ ధ్రువీకరణ వంటి అంశాల్లో నైపుణ్యత పెంపొందించుకోవాలన్నారు .నేడు జూన్ 12 న పాతపట్నం లో జరగబోయే వెన్నుపోటు కు రెండేళ్లు భారీ నిరసన ర్యాలీ లో ప్రజా వ్యతిరేక కూటమి ప్రభుతా వైఫల్యాలను ఎండగట్టేందుకు ప్రతీ ఒక్కరూ సిద్ధంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ప్రతీ కార్యకర్త క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. బోగస్ ఓట్లపై ఎన్నికల అధికారులకు ఆధారాలతో పిర్యాదులు చేయాలని ,ప్రతీ అరుదైన ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం ఎమ్మెల్సీ కుంభ రవిబాబు మాట్లాడుతూ ఎస్. ఐ.ఆర్ ప్రక్రియలో ప్రతీ కార్యకర్త అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు . కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. సూపర్ సిక్స్ అంటూ కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి దుంపల రామారావు మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపడుతున్న . ఓటర్ల జాబితాలో తప్పులని సరిదిద్దడం ,కొత్త ఓటర్ల నమోదుకు సహకరించడం ,అర్హత లేని బోగస్ ఓట్లను గుర్తించి తొలగించే ప్రక్రియలో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొనాలన్నారు. రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఓటు హక్కు రక్షణే తొలి అడుగని ,ఇందులో నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. ప్రతీ ఒక్క నాయకుడు ,కార్యకర్త ఓటర్ జాబితా సవరణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కూటమి ప్రభుత్వానికి స్థానిక సంస్థల్లో విజయం ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త





కార్యదర్శి చింతాడ సూర్యనారాయణ , ఎంపీపీ లు, జెడ్పీటీసీ లు,ఎంపీటీసీ లు ,మాజీ సర్పంచులు ,బూత్ లెవెల్ ఏజెంట్లు ,నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు శివారులో తప్పిన పెను ప్రమాదం: విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన అతివేగపు కారు!




**రోడ్డు పక్కన పోల్‌ను బలంగా ఢీకొట్టిన వాహనంకారులో ఉన్న యువకులు సురక్షితం**

**ఊపిరి పీల్చుకున్న స్థానికులునష్ట పరిహారం చెల్లించేందుకు వాహనదారుల అంగీకారంలి**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణ శివారులో గురువారం తెల్లవారుజామున ఒక ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. అతివేగంగా దూసుకొచ్చిన ఒక కారు అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**అతివేగమే ప్రమాదానికి కారణంమ**

స్థానికులు కథనం ప్రకారం.. పాపయ్య చావుడు ప్రాంతానికి చెందిన కొంతమంది యువకులు గురువారం తెల్లవారుజామున కారులో ప్రయాణిస్తున్నారు. గొల్లప్రోలు నుండి పిఠాపురం వైపు వీరు వెళ్తుండగా, కారు అత్యంత వేగంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గొల్లప్రోలు పట్టణ శివారులోని ఒక పెట్రోల్ బంక్ సమీపానికి వచ్చేసరికి, వాహనం డ్రైవర్ నియంత్రణ కోల్పోయింది. దాంతో కారు ఒక్కసారిగా రోడ్డు పక్కకు దూసుకెళ్లి, అక్కడ ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది.

**తప్పిన ప్రాణాపాయం**

ఢీకొట్టిన వేగానికి విద్యుత్ స్తంభం స్వల్పంగా దెబ్బతింది. అయితే, అదృష్టవశాత్తూ కారులోని ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోవడం లేదా ఇతర కారణాల వల్ల లోపల ఉన్న యువకులెవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. తెల్లవారుజామున సమయం కావడంతో రహదారిపై వేరే వాహనాలు, విద్యుత్ తీగలు తెగిపడకపోవడంతో ఒక పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. ప్రమాద శబ్దం విన్న పెట్రోల్ బంక్ సిబ్బంది, స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని కారులో ఉన్నవారిని సురక్షితంగా బయటకు తీశారు.

**పోలీస్ స్టేషన్ వరకు వెళ్లకుండానే సయోధ్య**

ఈ ఘటనపై సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభానికి సంబంధించిన పూర్తి నష్టపరిహారాన్ని తామే చెల్లిస్తామని కారులో ఉన్న యువకులు మరియు వారి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. నష్టపరిహారం ఇచ్చేందుకు వారు అంగీకరించడంతో, విద్యుత్ శాఖ అధికారులు ఈ విషయమై పోలీసులకు ఎలాంటి రాతపూర్వక ఫిర్యాదు చేయలేదని సమాచారం. దీంతో ఈ వివాదం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లకుండానే ముగిసింది.

# ప్రజల సమస్యలు తీర్చేందుకే ప్రజా దర్బార్




**ప్రజాజ్యోతిరిపోర్టర్ :- యం. నరేష్.శ్రీకాకుళం** పాతపట్నం శాసనసభ్యులు వారి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన “ప్రజా దర్బార్” కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా సమస్యలు తెలుసుకొని, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించిన స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు .ఈ ప్రజా దర్బార్ లో,,. 42 వినతి పత్రాలు స్వీకరించారు .రెవెన్యూ, రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి ప్రధాన సమస్యలతో పాటు రేషన్ కార్డులు, పింఛన్లు, ఇల్లు స్థలాలు, గృహ నిర్మాణాలు,వృద్ధులు--వికలాంగులు--వితంతువుల వ్యక్తిగత వినతులు స్వీకరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి అర్జీపై స్పష్టమైన చర్యలు తీసుకుని, 15 రోజుల్లో పరిష్కార వివరాలు ప్రజలకు తెలియజేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

# వెంకటేశ్వరా విశ్వవిద్యాలయం నందు స్వర్ణ పథకాన్ని సాధించిన ఇంద్రావతి ...........




**చాగలమర్రి,జూన్11(ప్రజాజ్యోతిన్యూస్);** చాగలమర్రి మండలంలోని గొడుగునూరు గ్రామానికి చెందిన పుజనబోయిన ఇంద్రావతి,శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహించిన 63వ వార్షిక స్నాతకోత్సవం లో ఎం.ఎ పాపులేషన్ లో విశిష్ట ప్రతిభ కనబరిచి స్వర్ణ పథకాన్ని సాధించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్,శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వైశాల్ ఛాన్సర్ తాత నర్సింగరావు,మరియు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ల అందరూ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సోహన్లాల్ నగ్గా గారి చేతుల మీద ఇంద్రావతి కీ స్వర్ణ పథకాన్ని బహుకరించారు. ఈ విషయానికి పురస్కరించుకొని గొడుగునూరు గ్రామ పెద్దలు మరియు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో (ఎస్ఐఆర్) పై అవగాహన సదస్సు





**కంబదూరు జూన్ 11: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రం లోని ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన ఉన్న ఎస్.ఎల్. ఆర్ పంక్షన్ హాల్ నందు వైఎస్ఆ ర్సిపి మండల బూతు విభాగం కన్వీనర్ మీసేవ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అవగాహన సదస్సు బూత్ లెవెల్ సమావేశానికి,ముఖ్య అతిథులుగా కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య తో పాటు కేంద్ర కమిటీ సభ్యులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సానుభూతి పరుల ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా గ్రామాల బూత్ ఏజెంట్లదే నని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నాయని, కనుక చట్టపరంగా 18 సంవత్సరాలు వయస్సు నిండిన వారందరినీ ఓటర్ల జాబితాలో చేర్పించే బాధ్యతను ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుద్దెళ్ళ నాగరాజు, ఎంపీపీ రాళ్ల అనంతపురం భీమేష్, వైఎస్ఆర్సిపి జిల్లా డాక్టర్ల విభాగం అధ్యక్షుడు డాక్టర్ బొమ్మయ్య,, జిల్లా బూతు విభాగం కార్యదర్శి నీలి శంకరప్ప, రైతు విభాగం కార్యదర్శి గాజుల రామాంజనేయులు, తాలూకా మైనార్టీ విభాగం అధ్యక్షుడు దాదు, మండల కన్వీనర్ హనుమంత రాయుడు, టౌన్ కన్వీనర్ వడ్డే వెంకటప్ప, మండల ప్రధాన కార్యదర్శి మల్లూరు వెంకటేశులు,, అండేపల్లి రమేష్,కుమ్మర గంగాధర , ఓంటా రెడ్డిపల్లి వెంకటేశులు, శ్రీనివాసులు, మల్లికార్జున ,రామస్వామి, రాజు, నవ, ప్రవీణ్, జెల్లిపల్లి తిమ్మరాజు, జెల్లిపల్లి రామంజి,ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా కో - ఆర్డినేటర్లు , తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక దర్యాప్తుతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి.:

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**రాజన్న సిరిసిల్ల :** వేములవాడ సబ్-డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి, నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, పోలీసు సిబ్బంది పనితీరు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .....జిల్లాలో నమోదయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా, నిష్పాక్షికంగా దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో అవసరమైతే న్యాయ సలహాలు తీసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని పేర్కొన్నారు.పెండింగ్ నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించి, నిందితుల అరెస్టులో నిర్లక్ష్యానికి తావివ్వవద్దని స్పష్టం చేశారు.పోలీసుల ప్రవర్తనే శాఖ ప్రతిష్ఠను నిర్ణయిస్తుందని, విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి సీఐ , ఎస్.ఐ తమ పరిధిలో స్థానిక ఇంటెలిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ముందస్తు సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పోలీసు శాఖపై విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిఎస్పీ లు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు , సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, మధుకర్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్,రమాకాంత్, రమేష్, రామ్మోహన్, ప్రేమనందం, మోతిరాం, సిబ్బంది పాల్గొన్నారు

# వేలేరుపాడు పి హెచ్ సి లో యోగాంధ్ర 2026 అవగాహన కార్యక్రమం

**వేలేరుపాడు : 11 జూన్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్)** యోగాంధ్ర 2026 కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ వేలేరుపాడులో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యుడు డా. అఖీబ్ షరీఫ్ మాట్లాడుతూ, రోజుకు 10,000 అడుగులు నడవడం, చక్కెర తగ్గించడం మాత్రమే ఆరోగ్యానికి సరిపోదని, ఇన్సులిన్ నియంత్రణ కోసం ప్రోటీన్ తీసుకోవడం, యోగా మరియు స్ట్రెంగ్త్ ట్రైనింగ్ తప్పనిసరి అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "చాలామంది యాక్టివ్ లైఫ్ స్టైల్ పాటిస్తూ తాము ఆరోగ్యంగా ఉన్నామని భావిస్తున్నారు. కానీ నడక మరియు చక్కెర తగ్గించడం మాత్రమే సరిపోదు. ఇవి మంచి ప్రారంభం అయినప్పటికీ, స్ట్రెంగ్త్ ట్రైనింగ్‌కు ప్రత్యామ్నాయం కావు" అన్నారు.

ఆయన వివరించారు భారతీయుల ఆహారం ఎక్కువగా కార్బోహైడ్రేట్లు (అన్నం, రొట్టెలు) కలిగి ఉండి, ప్రోటీన్ తక్కువగా ఉంటుందని చెప్పారు. "రిఫైన్డ్ కార్బోహైడ్రేట్లు (చక్కెర లేకపోయినా) కూడా ఇన్సులిన్ స్థాయిని పెంచుతాయి. కేవలం చక్కెర తగ్గించి, ఎక్కువ అన్నం లేదా రొట్టెలు తినడం వల్ల ప్రయోజనం ఉండదు" అని తెలిపారు.

30 సంవత్సరాల తర్వాత ప్రతి దశాబ్దానికి 3--8% వరకు కండరాల మాస్ తగ్గిపోతుంది. దీనిని సార్కోపీనియా (Sarcopenia) అని అంటారు. కండరాలు శరీరంలో గ్లూకోజ్ వినియోగానికి కీలకమని చెప్పారు. "వారానికి కనీసం రెండు సార్లు స్ట్రెంగ్త్ ట్రైనింగ్ చేయడం ద్వారా ఇన్సులిన్ రెసిస్టెన్స్ తగ్గించుకోవచ్చు" అని సూచించారు.

**యోగా మరియు స్ట్రెంగ్త్ ట్రైనింగ్ పాత్ర:**

యోగా ద్వారా కండరాల బలం, శరీర సమతుల్యత, వశ్యత (Flexibility) మరియు కోర్ స్ట్రెంగ్త్ మెరుగుపడతాయి. వీరభద్రాసనం, ఫలకాసనం ఉత్కటాసనం వంటి యోగాసనాలు కండరాలను బలోపేతం చేసి, స్ట్రెంగ్త్ ట్రైనింగ్‌కు సహాయకంగా పనిచేస్తాయి. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడి, మధుమేహం మరియు రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది.

**ఆహారంపై సూచనలు:**

ధాన్యాలు, పప్పులు, మిల్లెట్స్ సమతుల్యంగా తీసుకోవాలి. పాలు, గుడ్లు, మాంసం వంటి ప్రోటీన్ ఆహారం చేర్చాలి. పెద్దలలో చక్కెర రోజువారీ శక్తిలో 5% కంటే తక్కువగా ఉండాలి. 2 సంవత్సరాల లోపు పిల్లలకు అదనపు చక్కెర ఇవ్వకూడదు. చివరిగా ప్రజలు సమతుల్య ఆహారం, క్రమమైన యోగా, వ్యాయామం మరియు స్ట్రెంగ్త్ ట్రైనింగ్ పాటించడం ద్వారా దయాబెటిస్, బీపీ వంటి జీవనశైలి వ్యాధులను సమర్థవంతంగా నియంత్రించుకోవచ్చని డా. అఖీబ్ షరీఫ్ తెలిపారు.



# ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాలతనిఖీలు







ఎస్సై కే. మధుసూదన రావు.

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ చెక్పోస్ట్ లో పాతపట్నం ఎస్సై కే మధుసూదనరావు ఆధ్వర్యంలో తన సిబ్బందితో గురువారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ లో వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. వాహన దారులు సరైన ధ్రువపత్రాలు రన్నింగ్ లో ఉన్న వి ఉంచుకోవాలని లేనిచో వారిపై చర్యలు తప్పవని, మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

# బీచ్ టూరిజం అభివృద్ధికి కలెక్టర్ వినోద్ కుమార్ ప్రత్యేక చర్యలు

## వాడరేవు, రామాపురం బీచ్‌ల వద్ద బీచ్ ఆఫీసులు, అత్యవసర వైద్య కేంద్రాల ఏర్పాటు

## పర్యాటకులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై అధికారులకు ఆదేశాలు

**బాపట్ల జూన్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, చీరాల వాడరేవు, వేటపాలెం రామాపురం బీచ్‌లను మరింత ఆకర్షణీయ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. గురువారం చీరాల, వేటపాలెం మండలాల్లోని వాడరేవు, పొట్టి సుబ్బయ్యపాలెం, అక్కాయపాలెం, రామాపురం బీచ్‌లలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పర్యాటక సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. సూర్యలంక బీచ్‌లో ఏర్పాటు చేసిన తరహాలోనే వాడరేవు, రామాపురం బీచ్‌ల వద్ద బీచ్ ఆఫీసులు, మెడికల్ ఎమర్జెన్సీ కేర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.పర్యాటకుల రద్దీ రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు లేదా ప్రభుత్వ భవనాల్లోనే ఈ కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని సూచించారు. బీచ్‌లకు వెళ్లే రహదారులను పరిశీలించిన కలెక్టర్, బీచ్ ఆఫీసులకు అవసరమైన భవనాలను తక్షణమే గుర్తించాలని, నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను పునరుద్ధరించాలని ఆదేశించారు.వాడరేవు గ్రామ శివారులో గతంలో నిర్వహించిన టోల్ గేట్‌ను పునరుద్ధరించాలని సూచించిన కలెక్టర్, గత ఏడాది దాని ద్వారా గ్రామానికి రూ.4 లక్షల ఆదాయం లభించిందని గుర్తుచేశారు. టోల్ గేట్‌ల ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీ, బీచ్ అభివృద్ధికి వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీచ్‌ల వద్ద ఐదు టోల్ గేట్‌ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించి నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.వాడరేవు బీచ్‌లో అపరిశుభ్రత నెలకొనడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ కార్యదర్శిని నిలదీస్తూ, పారిశుద్ధ్య కార్యక్రమాలు



సమర్థవంతంగా నిర్వహించకపోవడం వల్ల బీచ్ పరిశుభ్రత దెబ్బతింటోందన్నారు. విధి నిర్వహణలో మార్పు రాకపోతే తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యాటకుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రతిరోజూ ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం వేటపాలెం మండలం అక్కాయపాలెంలోని స్వర్ణ గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత మూడు నెలలుగా ప్రభుత్వ సేవల నమోదు తగ్గిపోవడంపై ఆరా తీశారు. నెలకు కనీసం 90 సేవలు కూడా నమోదు కాకపోవడంపై సిబ్బందిని ప్రశ్నించారు.ఆన్‌లైన్ హాజరు నమోదులను పరిశీలించిన కలెక్టర్, ఆలస్యంగా విధులకు హాజరవుతున్న సిబ్బంది పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు తక్షణమే దస్త్రం సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రజలకు చేరువగా సేవలు అందించేందుకు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటికీ, ప్రజల్లో అవగాహన కల్పించడంలో సిబ్బంది విఫలమవుతున్నారని పేర్కొన్నారు. సచివాలయాల ద్వారా అందుబాటులో ఉన్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రచారం చేపట్టాలని, సిబ్బంది పనితీరులో మార్పు రావాలని హెచ్చరించారు.ఈ పర్యటనలో చీరాల ఆర్డీవో లవన్న, పర్యాటక శాఖ అధికారి ఆనంద సత్యపాల్, తహసీల్దార్లు గోపీకృష్ణ, సంబంధిత ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు సమష్టి కృషి అవసరం

బీఎల్‌వోలు, బీఎల్‌ఏల సమావేశంలో కమిషనర్ హాసిని, తహసీల్దార్ సలీమా



**బాపట్ల జూన్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ ఎం.హాసిని, తహసీల్దార్ ఎస్.కె. సలీమా సూచించారు. స్థానిక బాపట్ల మునిసిపల్ కౌన్సిల్ హాల్‌లో గౌరవ బాపట్ల జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ మరియు బాపట్ల పురపాలక సంఘం ప్రత్యేకాధికారి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆదేశాల మేరకు కమిషనర్, తహసీల్దార్ బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్‌ఏలు) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ హాసిని మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు అనర్హుల పేర్లను గుర్తించి తొలగించే ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించే విధంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.తహసీల్దార్ షేక్ సలీమా మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ కేంద్రానికి రాజకీయ పార్టీలు తప్పనిసరిగా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలని సూచించారు. బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఓటరు నమోదు, సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.జూన్ 15 నుంచి జూలై 14 వరకు నిర్వహించే ఇంటింటి గణన కార్యక్రమంలో బీఎల్‌వోలు ముందస్తుగా నింపిన ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని తెలిపారు. ఇంటికి తాళం వేసి ఉంటే మూడు సార్లు సందర్శించే అవకాశం ఉంటుందని వివరించారు. ముసాయిదా ఓటరు జాబితా జూలై 21న, తుది ఓటరు జాబితా సెప్టెంబర్ 22న ప్రచురించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో బీఎల్‌వోలు, బీఎల్ ఏలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో నూతన పరికరాలను ప్రారంభించిన: సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక పరికరాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.? కమిషనరేట్ వాహనాల నిర్వహణను మరింత సులభతరం చేసేందుకు గాను రూపొందించిన 'టూ పోస్ట్ హైడ్రాలిక్ లిఫ్ట్' మరియు 3 హెచ్.పి కంప్రెషర్‌తో కూడిన టైర్ చేంజర్ టూల్'లను సీపీ పరిశీలించి,వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు.?ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ?మోటార్ ట్రాన్స్‌పోర్ట్ గ్యారేజ్ నందు ఈ నూతన పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా ఇక్కడ పనిచేసే మెకానిక్‌లకు వాహనాల రిపేర్ పనులు సులభతరం అవుతాయి. ఈ హైడ్రాలిక్ లిఫ్ట్ ద్వారా వాహనాన్ని సులభంగా పైకి లేపి, కింది భాగంలో ఉండే ఎలాంటి మరమ్మత్తులనైనా ఎంతో సురక్షితంగా, వేగంగా చేసుకునే వీలుంటుంది. అలాగే 3 హెచ్.పి కంప్రెషర్ టైర్ చేంజర్ టూల్ ద్వారా వాహనాల టైర్ల మార్పిడి ప్రక్రియ మరింత సులభం కానుందన్నారు.?సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, పోలీస్ వాహనాలు ఎల్లప్పుడూ కండిషన్‌లో ఉండి శాంతిభద్రతల పరిరక్షణకు త్వరితగతిన అందుబాటులో ఉంటాయని సీపీ పేర్కొన్నారు. గ్యారేజ్ నిర్వహణను, వాహనాల భద్రతను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో ఆర్మడ్ రిజర్వ్ విభాగానికి ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మేడ కిరణ్ కుమార్, రజినీకాంత్, శ్రీధర్ రెడ్డి కమిషనరేట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన అధికారులు, మెకానిక్‌లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని అన్ని ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలను నిర్మించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈరోజు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు గౌరవప్రదమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.తొలి దశలో భాగంగా 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఒకే నమూనాలో కొత్త భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దె ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న కార్యాలయాల సమస్యకు దీని ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు తుది డిజైన్లను ఖరారు చేస్తామని తెలిపారు. భవన నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు, ఓఆర్ఆర్ పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి ఆధునిక సమీకృత భవనాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్, పటాన్‌చెరు, కోహెడలలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వం ప్రణాళిక లేకుండా మండలాల పునర్విభజన చేసిందని విమర్శించిన మంత్రి, తాము కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను భర్తీ చేసి పరిపాలనను బలోపేతం చేశామని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఎస్ఎల్బీసీ కాలువ పనులను పరిశీలించిన మంత్రి కొమటిరెడ్డి

**నల్గొండ :** నల్లగొండ మండలం గుండ్లపల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న ఎస్ఎల్బీసీ (రాఒఃఅ) కాలువ లైనింగ్ పనులను ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిని మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కాలువ ఆధునీకరణ ద్వారా సాగునీటి పంపిణీ మరింత సమర్థవంతంగా జరిగి, మన రైతు సోదరులకు అధిక ప్రయోజనం చేకూరుతుంది. వ్యవసాయ రంగాభివృద్ధి, నీటి వనరుల సమర్థ వినియోగమే ధ్యేయంగా మా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాజెక్టు పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# శబరి,గోదావరి సంగమం వద్ద అరుదైన మెరుపు దృశ్యం!..









**ఎన్నో ప్రత్యేకతలు ఉన్న సంగమంలో అద్భుతం జరగబోతోందా?..**

**వి.ఆర్.పురం,జూన్11(ప్రజాజ్యోతి ప్రతినిధి)** శబరి గోదావరి సంగమం లో బుధవారం సాయంత్రం అద్భుతమైన దృశ్యం కనిపించింది. కొంతమంది వీక్షకులు కెమెరాల్లో ఈదృశ్యాన్నిబంధించారు. విపరీతమైన వడగాల్పులతో ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారింది.చరిత్రలో మునుపెన్నడు లేనివిధంగా ఎండల తీవ్రతతో ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు.ఈక్రమంలో పకృతిలో కనిపించిన అత్యంత అద్భుతమైన అరుదైన దృశ్యం కూనవరం, వరరామ చంద్రాపురం, వేలేరుపాడు మధ్యలో గల శబరి, గోదావరి సంగమం లో కనిపించింది.భయంకరమైన శక్తివం తమైన ఉరుములు మెరుపులతో బుధవారం నాడు వాతావరణం మారిపోయింది. ఉన్నట్టుండి మెరుపులుదాడిలో శబరి,గోదావరి సంఘంలో అరుదైన మెరుపు దృశ్యం అద్భుతంగా ఆకట్టుకుంది.భయభ్రాంతులకు, గురిచేసింది.ఆ దృశ్యంతో ప్రజలు తీవ్రభయాందోళనకు గురయ్యారు. మెరుపు క్షణాల్లో మాయమైంది. అయితే ఈమెరుపులు జనవాసాల్లో దూరంగా సంభవించడంతో ఎటువంటి ప్రాణ,ఆస్తి,నష్టం జరగలేదు. అంతా సరే ఆ మెరుపు జరిగిన ప్రాంతం అద్భు తమైన పుణ్యస్థలం నాగ సాధువులు,అఘోరాలు,మొదటి కార్తీ కమాసం రోజు,అద్భుతమైన క్షణాలను ఇక్కడ గడుపుతారు. సంగమం లో స్నానాలు ఆచరిస్తున్నారు.అంత ప్రత్యేకత ఈ శబరి–గోదావరి సంగమానికి ఉంది.మెరుపుజరిగిన ప్రాంతానికి ఎదురుగా వడ్డిగూడెం గ్రామ పురాతన శివాలయం ఈ ప్రాంతమంతటా "శ్రీరాముడు"నడయాడిన పుణ్యభూమి,శ్రీరామగిరి పురాతన చరిత్రకలిగిన దేవాలయం,రామాలయం పక్కనే ఉన్న గోదావరిలో రామలక్ష్మణుల పాదాలు,అతి దగ్గరలో కూనవరం శివాలయం,కూతవేటు దూరంలో కుమారస్వామి వారి పురాతన శివాలయం గొమ్ముగూడెం లో ఇన్ని అద్భుతాల మధ్య రాణి రుద్రమదేవి పర్యటన లో భాగంగా నివసించిన ప్రాంతంగా! ఎరుగాంచిన పుణ్య క్షేత్రాలు, అద్భుతమైన కట్టడాలు ఉన్నాయి.ఈ ప్రాంతం చరిత్రలో నిలిచిన అద్భుతమైన దైవభక్తిని కలిగిఉంది.అందుకే కార్తీక మాసం మొదటిరోజు సంఘమానికి పుణ్యస్నానాలు ఆచరించడానికి వస్తున్నారని, ఇదిచరిత్ర చెప్పేనిజాలని,ఇక్కడిభక్తుల నమ్మకం.రాణి రుద్రమ దేవి కాలం నాటి "రుద్రమకోట" ఉందని,ఐదు ఏళ్ల క్రితం గొమ్ముగూడెంలోని శివాలయంలో "కలశం"గిరగిరా తిరిగిం దని,భక్తులు సిద్ధాంతవేత్త ఆంజనే యస్వామి,భక్తుడు సవలం రాజేంద్ర ప్రసాద్,సనాతన ధర్మాన్ని బలంగా నమ్మే ములకాల సాయికృష్ణ,శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు, ప్రజాజ్యోతి ప్రతినిధికి వివరించారు. ఈసం దర్భంగా, వారు మాట్లాడుతూ, అద్భుతమైనశక్తి ఈ శబరి, గోదావరి, సంఘంలో ఉందని, బుధవారం సాయంత్రం జరిగిన దృశ్యం, ఓమంచి కార్య క్రమానికి సంకేతాలు కనిపిస్తున్నాయన్నారు. పేరంటాలపల్లి, పాపికొండలు,ఈప్రాంతంలోనే ఉన్నాయి." వాలీ "సుగ్రీవుడి" గుట్టలు,దక్షిణముఖం కలిగిన పురాతన చరిత్రకలిగిన శ్రీ రామగిరి దేవాలయం ఈప్రాం తంలోనే ఉన్నాయి.ఏది ఏమైనా ఇదొక మహాఅద్భుతంమని వారు కొనియాడారు.

# పునరుత్పత్తి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం,



**డోన్(ప్రజా జ్యోతి) జూన్ 11** నంద్యాల జిల్లా గురువారండోన్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రామాలలో పశువుల సమూహము పునరుత్పత్తి పుస్తక ఆవిష్కరణ విలేజ్ హెర్ద్ ఫర్టిలిటీ రిజిస్టర్ కార్యక్రమంలోడోన్ శాసనసభ్యులుకోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్,నాగరాజు, ఎమ్మెల్యే జయసూర్య ప్రకాశ్ రెడ్డి,మాట్లాడుతూ, పశు సంవర్ధక రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని అన్నారు. పశువుల ఆరోగ్యం, సంతానోత్పత్తి వివరాలను క్రమబద్ధంగా నమోదు చేయడం ద్వారా పాడి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందనిపేర్కొన్నారు. విలేజ్ హెర్ద్ ఫర్టిలిటీ రిజిస్టర్ ద్వారా పశువుల పునరుత్పత్తి స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో పాటు, సకాలంలో వైద్య సేవలు అందించడానికి అవకాశం కలుగు తుందని తెలిపారు. పశుసంవర్ధక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పుస్తకాన్ని డోన్ శాసనసభ్యులు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారులు, తెలుగుదేశం పార్టీ కార్య కర్తలు, కూటమినాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రప్రయోజనాలకోసం నిర్వాసితులుగా మారినవారికి అన్యాయంచేయాలని చూస్తే సహించేది లేదు!..





**గ్రామసభను బైకాట్ చేసిన నిర్వాసితులు..!**

**మభ్యపెట్టి నిర్వాసితులను ఖాళీచేయించాలనిచేస్తే చూస్తూ ఊరుకోం..!**

**మండల ఎంపీపీ కారం లక్ష్మి..!**

**వి.ఆర్.పురం,జూన్ 11(ప్రజాజ్యోతి ప్రతినిది)** పోలవరం నిర్వాసితులకు పూర్తినష్టపరిహారం,భూనష్టపరిహారం పునరావాసం కల్పించకుండా మాయమాటలతో మభ్యపెట్టి నిర్వాసితులను గ్రామా లనుంచి కాళీచేయించాలని చూస్తే సహించేదే లేదని,అవసరమైతే అధికారులను గ్రామాల్లో నిర్వాసితులంతా కలిసి బంధిస్తారని మండల ఎం.పీ.పీ కారం లక్ష్మిహెచ్చరించారు. గురువారం, వరరామచంద్రాపురం, మండలం తుష్టివారిగూడెం,గ్రామంలో నిర్వాసితులను ఆగ్రా మం నుంచి ఖాళీచేయించి నిర్వాసితకాలనీకి పంపించడం కోసం ప్రయత్నంలో భాగంగా గ్రామ సభనిర్వహించారని, నిర్వాసితులంతా ముక్తకంఠంతో మాకుఇవ్వాల్సిన భూనష్టప రిహారం భూమికిభూమి ఇవ్వాలని ఇచ్చినటువంటి భూమిలో జామాయిల్ మోట్లు తీయించాలని,దానితోపాటుగా పునరావాస కాలనీలో అన్ని సదుపాయాలు కల్పిస్తేనే మేము తరలివెళ్తాం తప్ప ఇవన్నీ చేయకుండా మమ్మల్ని వెళ్ళమంటే వెళ్లేదిలేదని చెప్పి గ్రామ సభను బైకాట్ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అదేవిధంగాఇప్పటివరకు ఆదివాసీ నిర్వాసితులు సాగు చేస్తున్న ఆర్.ఓ.ఎఫ్.ఆర్,పట్టా భూములకు భూమికి భూమి నష్టపరి హారం గాని ప్రభుత్వం చెల్లించలేదని,ఇంకా కొంతమం దికి భూమికిభూమి ఇవ్వాల్సి ఉందని, ప్రభుత్వం వారు కొనుగోలు చేసిన భూమిని కొనుగోలు చేసిన రైతుల నుంచి అధి కారులుస్వాధీనంచేసి నిర్వాసిత రైతులకు ఇవ్వలే దని, ఇవేమీపరిష్కారం చేయకుండా మీరు ఖాళీచేసి పునరావాస కాలనీకి వెళ్తే పరిష్కారంచేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు.సుమారు 17 సంవత్సరాలుగా చేయలేనిది నిర్వాసితులు అక్కడికి వెళ్లిన తర్వాత చేస్తామని చెప్పటంఅంటే నిర్వాసితులను మోసం చేయడం తప్ప మరొకటి కాదని ఈరాష్ట్ర ప్రయోజనాలకోసంనిర్వాసితులుగా మారిన వారికి అన్యాయం చేయాలనిచూస్తే సహించేది లేదని అవసరమైతే ఆయాగ్రా మాల్లో అధికారులను నిర్వాసితులంతా కలిసిబం ధిస్తారని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ కారం లక్ష్మి,తో పాటుగా స్థానిక ఎం.పీ.టీ.సీ పూనెం ప్రదీప్ కుమార్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, నాయకులు సుధీర్,గ్రామస్తులు ఆసు పాండు,మాజీ సర్పంచ్ కారం శివరాజ్, కారం పాపయ్య,కారం సుబ్బయ్య, తుష్టి పాపారావు, కారం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులబస్సుల,భద్రత పట్టించుకోని స్కూల్ యాజమాన్యాలు,




**డోన్ (ప్రజా జ్యోతి) జూన్ 11** ఆంధ్రప్రదేశ్ రవాణా కమిషనర్ ఆదేశాల మేరకు, గత రెండు నెలలుగా అన్ని పాఠశాల బస్సులకు భద్రతా ప్రమాణాల తనిఖీలు నిర్వహించుటకు పాఠశాల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయబడినవి. డోన్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 76 పాఠశాల బస్సులు ఉండగా, వాటిలో 61 బస్సులు తనిఖీలకు హాజరై సహకరించాయి. ఒక బస్సు పూర్తిగా పనికిరాని స్థితిలో ఉండటంతో దానిని స్క్రాప్‌కు పంపవలసిందిగా ఆదేశించాము. మిగిలిన 60 బస్సులలో 23 బస్సులకు భద్రతా పరమైన లోపాలు గుర్తించబడగా, వాటిని సరిచేయుటకు నోటీసులు జారీ చేసి 7 రోజుల గడువు ఇవ్వబడింది. అందులో కేవలం 4 బస్సులు మాత్రమే లోపాలను సరిచేసి సమాచారం అందించాయి. మిగిలిన బస్సులు కూడా తమ భద్రతా లోపాలను సరిచేసి తిరిగి తనిఖీ నాకు హాజరైయిన అనంతరం మాత్రమే విద్యార్థులతో బస్సులను నడపవలెను. ఈ నెల 12వ తేదీ నుండి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో, భద్రతా ప్రమాణాల తనిఖీలకు హాజరు కాని 16 బస్సులపై, అలాగే గుర్తించిన భద్రతా లోపాలను సరిచేయకుండా నడుపబడుతున్న ఇతర బస్సులపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. విద్యార్థుల రవాణా కోసం ఉపయోగించే పాఠశాల బస్సులు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి. భద్రతా ప్రమాణాలను ఉల్లంఘించే బస్సులు మరియు సంబంధిత పాఠశాల యాజమాన్యాలపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని ఆర్టీవో,టి క్రాంతికుమార్, మోటారు వాహనముల తనిఖీ అధికారి తెలిపారు.

# బందెల రాజు వెకేషన్ బైబిల్ స్కూల్ వేసవి సెలవుల కార్యక్రమం



**డోన్ (ప్రజా జ్యోతి) జూన్ 11** డోన్ పట్టణంలోని వైయస్ నగర్‌లో ఉన్న బైబిల్ మిషన్ మరనాత చర్చిలో రెవరెండ్ బందెల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేకేషన్ బైబిల్ స్కూల్ (వి.బి.ఎస్.) కార్యక్రమం గురువారం ఘనంగా ముగిసింది. వేసవి సెలవుల సందర్భంగా చిన్నారుల్లో ఆధ్యాత్మిక చైతన్యం, నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రత్యేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. వేసవి సెలవుల కాలాన్ని సద్వినియోగం చేసుకునేలా పిల్లలకు బైబిల్ బోధనలు అందించాలనే ఉద్దేశంతో అనేక రోజుల పాటు ఈ తరగతులు నిర్వహించారు. చిన్నారుల వయస్సుకు అనుగుణంగా బైబిల్‌లోని ముఖ్యమైన సంఘటనలు, యేసుక్రీస్తు బోధనలు, విశ్వాసం, ప్రేమ, సేవాభావం, క్షమాగుణం వంటి విలువలను కథలు, పాటలు, ఆటలు, చిత్రాలు మరియు బొమ్మల ద్వారా సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, వేకేషన్ బైబిల్ స్కూల్ (ఎదీూ) అనేది చర్చిలు వేసవి సెలవుల్లో చిన్నారుల కోసం నిర్వహించే ప్రత్యేక ఆధ్యాత్మిక శిక్షణా కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా పిల్లలు దేవుని వాక్యాన్ని తెలుసుకోవడంతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, పరస్పర గౌరవం, సహాయ సహకార భావన వంటి సద్గుణాలను అలవర్చుకుంటారని పేర్కొన్నారు. తరగతులలో పాల్గొన్న చిన్నారులు బైబిల్ క్విజ్‌లు, గీతాలాపన, సృజనాత్మక కార్యక్రమాలు, జ్ఞాపక వచనాల అభ్యాసం, గ్రూప్ చర్చలు వంటి పలు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక పోటీలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా పిల్లలు ఆధ్యాత్మిక జ్ఞానంతో పాటు సామాజిక బాధ్యతలను కూడా తెలుసుకునే అవకాశం కలిగిందని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా రెవరెండ్ బందెల రాజు మాట్లాడుతూ, నేటి సమాజంలో చిన్నారులు సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావానికి ఎక్కువగా గురవుతున్న నేపథ్యంలో దేవుని వాక్యం వారికి సరైన మార్గదర్శకత్వాన్ని అందిస్తుందని అన్నారు. వచ్చే సంవత్సరం 500 నుండి 700 వరకు పిల్లలకు డ్రస్సులు స్కూలుకు సంబంధించిన వస్తువులు పంపిణీ చేస్తామని తెలిపారు,చిన్నపి వయస్సులోనే ఆధ్యాత్మికప్ విలువలు అలవర్చుకుంటే భవిష్యత్తులో వారు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. పిల్లలలో విశ్వాసం, ప్రేమ, కరుణ, సేవాపి భావనలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ముగింపు వేడుకలో వేకేషన్ బైబిల్ స్కూల్‌లో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో చర్చి సంఘ పెద్దలు, సేవకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విశ్వాసులు పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు

# ఓటరు సర్వే కోసం వచ్చే బిఎల్ఓ, బిఎల్ఏలకు సహకరించండి: మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి




**గుంతకల్లు జూన్ 11 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పురపాలక సంఘ పరిధిలో 2026 జూన్ 15 నుండి జూలై 14 వరకు సమగ్ర ఓటరు సర్వే వజఅం అశీఅ–2026) కార్య క్రమం నిర్వహించబ డు తుంది. ఈ సర్వేలో భాగంగా అన్ని రాజ కీయ పార్టీలు నుండి బూత్ లెవల్ ఏజెంట్లు కు సమగ్ర ఓటరు సర్వే పై అవగాహన సదస్సు నిర్వహిం చారు మున్సి పల్ కౌన్సిల్ హాల్ లో తేది 11. 06.2026న నిర్వ హించబ డింది. కాబట్టి పట్టణ ప్రజలందరికీ విజ్ఞప్తి ఏమనగా, బూత్ లెవల్ ఆఫీసర్లు తో పాటు బూత్ లెవల్ ఏజెంట్లు కూడా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే సమయం లో వారికి పూర్తి సహకారం అందించగలరు. సరైన మరియు బలమైన సమాచారాన్ని అందించడం ద్వారా ఈ కార్యక్రమం విజయవంతం అవుతుంది. ఈ సమగ్ర ఓటరు సర్వే–2026 కార్యక్రమం సక్రమంగా పూర్తవడానికి ప్రజలందరి సహకారం అత్యంత అవసరం. కావున ప్రజలు సహకరించవలసిందిగా గుంతకల్లు మున్సిపాల్ కమిషనర్ లక్ష్మీదేవి పత్రికల ద్వారా తెలిపారు.

# కుండలేశ్వరం క్షేత్రం లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పేరున ప్రత్యేక పూజలు





**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కుండాలేశ్వరం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు నేడు భారత ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ వారికి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల ఉండాలని కుండలేశ్వరం క్షేత్రంలో గ్రంధి నానాజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానమంత్రిగా సేవలందించిన నాయకుడిగా నరేంద్ర మోదీ కొత్త చరిత్ర సృష్టించారు. ఆయన ప్రధానమంత్రిగా 4,399 రోజులు పూర్తి చేసి, భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ గారి 4,398 రోజుల రికార్డును అధిగమించారు. ఈ చారిత్రాత్మక సందర్భంగా బిజెపి ప్రముఖ కార్యకర్తలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం కుండలేశ్వరం గ్రామంలో పుణ్యక్షేత్రమైన శ్రీ పార్వతీ సమేత కుండలేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారు సంపూర్ణ ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో దేశానికి మరింత సేవ చేయాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారు నాయకత్వంలో దేశం మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రగతి, డిజిటల్ విప్లవం మరియు అంతర్జాతీయ స్థాయిలో విశేష గుర్తింపును సాధించిందని పేర్కొన్నారు. దేశాభివృద్ధి పట్ల ఆయన అంకితభావం కోట్లాది భారతీయులకు, పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. దేశ ప్రజలు అందిస్తున్న అపారమైన ఆదరణకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ నిర్మాణానికి బీజేపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు(బాబీ మాస్టర్), జిల్లా బిజెపి కోశాధికారి గ్రంధి సూర్యనారాయణ గుప్త(నానాజీ), జిల్లా కార్యవర్గ సభ్యులు రాయపురెడ్డి భైరవమూర్తి , ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గొల్లకోటి వెంకటరెడ్డి, ముమ్మిడివరం టౌన్ బిజెపి అధ్యక్షుడు సన్నిధిరాజు వీరభద్ర శర్మ, ఐ .పోలవరం బిజెపి అధ్యక్షుడు సఖిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు

# యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ







**మెలియాపుట్టి (ప్రతినిధి): పి రవికుమార్ రెడ్డి**

**ప్రజా జ్యోతి జూన్ 11 :** మెలియాపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక మఠం వీధి యువత (క్రీడాకారులు) కోరిక మేరకు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడే విధంగా యువకులకు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు(ఎంజీఆర్) గారి సౌజన్యంతో ఎంజిఆర్ క్రికెట్ కిట్(క్రీడ పరికరాలు) ను శ్రీకాకుళం టిడిపి పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అనపాన. రాజశేఖర్ రెడ్డి చేతుల మీదగా క్రీడాకారులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు రేఖాన.వాసు, దుక్క. శంకర్ రెడ్డి, నక్కల సీతయ్య రెడ్డి గాలి రామకృష్ణ, లంక బృందావన్, స్థానిక యువకులు కమ్మ కట్ల మణి, పట్నాన. జగది, సంతోష్ పట్నాయక్ తదితర యువకులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రం లో రైతాంగానికి అవసరమైన వరి విత్తనాలు....







**మెలియాపుట్టి (ప్రతినిధి): పి రవికుమార్ రెడ్డి**

**ప్రజా జ్యోతి జూన్ 11 :** ఈరోజు మెలియాపుట్టి మండల కేంద్రంలో గల రైతు సేవా కేంద్రం వద్ద మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతాంగానికి అవసరమైన వరి విత్తనాలను సబ్సిడీపై అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆర్. జరిత ఆధ్వర్యంలో స్థానిక రైతులకు పంపిణీ చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో టిడిపి శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ అనపాన రాజశేఖర్ రెడ్డి ,మండల టిడిపి యూత్ అధ్యక్షులు బస్వ పరమేశ్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు రేఖాన వాసు , వై. శ్రీనివాసరావు, దుక్క శంకర్ రెడ్డి ,గాలి రామకృష్ణారెడ్డి, జన సైనికుడు పట్నాన ఈశ్వర్ రెడ్డి ,స్థానిక రైతులు కాళ్ల.కృష్ణారావు, బోను నీలకంఠ, కాళ్ల. లచ్చుము బోను సూరి, బోను ఢిల్లీ, పారిశిల్లి సిమ్మయ్య ,బోను శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

## శరభవరం,వేములపాలెంలో

# బాధిత కుటుంబాలకు ముదునూరి పరామర్శ

**--మహేశ్వరరావు కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం**

**కాకినాడ జిల్లా జూన్ 11 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకులు,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు గురువారం ప్రత్తిపాడు మండలంలోని శరభవరం,వేములపాలెం గ్రామాల్లో పర్యటించి ఇటీవల అకాల మరణం చెందిన నాయకుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.శరభవరం గ్రామంలో వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు త్రివేద్దుల మహేశ్వరరావు (మహేష్) కుటుంబ సభ్యులను కలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందజేసి,ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.అదే గ్రామంలో మాజీ ఎంపీటీసీ మలిరెడ్డి నారాయణరావు కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అనంతరం వేములపాలెం గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకులు తుట్టా జమిందారు భార్య అనంతలక్ష్మి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి



తెలిపారు.ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన నాయకుల సేవలను గుర్తు చేసుకుంటూ,వారి కుటుంబాలకు వైసీపీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్య క్రమాల్లో ఎంపీటీసీ అమ రాది కాశీ,మండల యూత్ వింగ్ అధ్యక్షులు చందక నాని,రంగనాథం అబ్బాయి, రామదేవు తమ్మారావు, రామదేవు రాంబాబు, రామదేవు వీరబాబు,గట్ట దొర,ఎలుగుబంటి బాబురావు,రామిశెట్టి రాంబాబు, మలిరెడ్డి రాజా,జగ్గిలిక సత్తిబాబు,గొనగాల అజయ్,కోలా తాతబాబు,దాడి పుత్రయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# కవిటంలో ఆలయం నిర్మాణం పనులు పరిశీలించిన ఎమ్మెల్యే పితాని.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 11.** పోడూరు మండలం కవిటం లో జరుగుతున్న సోమేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను గురువారం ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ టీడీపీ నాయకులు, దేవస్థానం ఈవో ఎం సంతోష్ కుమార్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనా రాయణ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, అందుకు ఆలయాలు అవసరమని స్పష్టం చేశారు. దేవస్థానం చైర్మన్ గుడిమెట్ల నరేంద్ర రెడ్డి సోమేశ్వర స్వామి ఆలయ పున:నిర్మాణ పనులు చురుగ్గా జరగడం పట్ల అభినందించారు. గ్రామంలో పెద్దలు ఆలయ నిర్మాణానికి అందిస్తున్న విరాళాల ప్రోత్సాహం వారి భక్తికి నిదర్శనం అన్నారు. ప్రతి దాతకు పేరు పేరున ఆయన అభినందనలు తెలిపారు. ఆలయ నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నిధులు మంజూరు తోడ్పాటుతో అద్భుతమైన ఆలయ నిర్మాణం జరుగుతోందని మంత్రి నిర్మల సీతారామన్ కృషి పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కవిటం గ్రామస్తులు అదృష్టవంతులని సుందరమైన, అద్భుతమైన, శక్తివంతమైన ఆలయ పునః నిర్మాణం పూరై ఆలయ ప్రతిష్టతో స్వామి అమ్మవార్ల నిత్య పూజలతో గ్రామం, ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కవిటం సొసైటీ అధ్యక్షుడు, ఆచంట ఏఎంసీ ఎక్స్ అఫీషియో మెంబర్ ఊడిగ శ్రీనివాసరావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు కర్రి శ్రీనివాసరెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, టిడిపి గ్రామ అధ్యక్షుడు గుబ్బల అప్పన్న స్వామి, టిడిపి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు మేడపాటి సుబ్రహ్మణ్యేశ్వర గంగాధరరెడ్డి, బూత్ కన్వీనర్ బూరాబత్తుల దుర్గాప్రసాద్, టిడిపి నాయకులు గుత్తుల రాము, దొంగ గౌరవయ్య, దేవస్థానం సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి సభకు సర్వం సిద్ధం

**- శ్రేణులకు ఎమ్మెల్యే ఏలూరి దిశానిర్దేశం**



**పర్చూరు జూన్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** తిరుపతిలో ఈ నెల 12న నిర్వహించనున్న రెండేళ్ల నమ్మకం బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే, సభ అబ్జర్వర్ గా నియమింపబడ్డ ఏలూరి సాంబశివరావు గురువారం పరిశీలించారు. సభను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.సభా వేదికతో పాటు ప్రజల కూర్చునే ప్రదేశాలు, వాహనాల పార్కింగ్, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లు, రాకపోకల నిర్వహణ తదితర అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత బాధ్యులకు సూచించారు.అనంతరం నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన ఏలూరి సాంబశివరావు, సభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాల రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వేదికగా ఈ సభ నిలవనుందని పేర్కొన్నారు. గ్రామాలు, మండలాల వారీగా ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు.సభ ఏర్పాట్ల పరిశీలనలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, నెల్లూరు యువనేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ శ్రీకాంత్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 (ప్రజా జ్యోతి)** బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఆది శ్రీకాంత్ నేడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు అందేలా చూడటమే నా ప్రథమ కర్తవ్యమన్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరచడంతో పాటు రోగులకు నాణ్యమైన చికిత్స అందించేందుకు కృషి చేస్తామని డాక్టర్ ఆది శ్రీకాంత్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. డాక్టర్ ఆది శ్రీకాంత్ నియామకంతో బద్వేల్ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.






## మెగా హీరోల దూకుడు.. మూడు సినిమాలతో 900 కోట్ల బిజినెస్

తెలుగు సినీ పరిశ్రమలో ప్రస్తుతం మెగా హీరోల హవా కొనసాగుతోంది. వరుస విజయాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ మెగా ఫ్యామిలీ హీరోలు మరోసారి తమ స్టార్ పవర్‌ను నిరూపిస్తున్నారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, చిరంజీవి, రామ్ చరణ్ నటించిన తాజా చిత్రాలు భారీ వసూళ్లు నమోదు చేయడంతో మెగా అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. ఒక్కో హీరో ఒక్కో స్టైల్‌లో ప్రేక్షకులను అలరిస్తూ, రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. 2025లో విడుదలైన ఓజీ ద్వారా పవన్ కళ్యాణ్ అభిమానులకు సరికొత్త అనుభూతిని అందించారు. స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో కనిపించిన పవన్, తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.తెలుగు వార్తలు సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్, పవన్ లుక్, డైలాగ్స్ అభిమానుల్లో భారీ క్రేజ్‌ను తీసుకువచ్చాయి. విడుదల అనంతరం ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి పవన్ కెరీర్‌లో అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.ఇక మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సంక్రాంతి బరిలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. 70 ఏళ్ల వయసులోనూ తన ఫిట్‌నెస్, ఎనర్జీ, కామెడీ టైమింగ్‌తో చిరంజీవి మరోసారి ప్రేక్షకులను మెప్పించారు. కొత్త లుక్‌తో తెరపై కనిపించిన ఆయనకు అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ చిత్రం కూడా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి సంక్రాంతి సీజన్‌లో భారీ విజయంగా నిలిచింది. ఇక ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న చిత్రం పెద్ది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఈ స్పోర్ట్స్ ఎమోషనల్ డ్రామాలో రామ్ చరణ్ తన కెరీర్‌లోనే అత్యంత భావోద్వేగభరితమైన పాత్రల్లో ఒకటి పోషించారు. సినిమాలో చరణ్ నటన, పాత్ర కోసం చేసిన కష్టం ప్రేక్షకులను ఆకట్టుకుంది. భావోద్వేగ సన్నివేశాల్లో ఆయన ప్రదర్శనకు మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ఇప్పటికే రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించిన ఈ చిత్రం, త్వరలోనే రూ.400 కోట్ల మార్క్‌ను అందుకునే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తంగా పవన్ కళ్యాణ్ 'ఓజీ', చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు', రామ్ చరణ్ 'పెద్ది' చిత్రాలు కలిసి రూ.900 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు నమోదు చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇటీవల కాలంలో టాలీవుడ్ ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్య ఈ భారీ విజయాలు పరిశ్రమకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రభాస్‌తో ధురంధర్ దర్శకుడు ఆదిత్య ధర్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, పాన్ ఇండియా దర్శకుడు ఆదిత్య ధర్ కలయికపై వార్తలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. సోషల్ మీడియాలో ఈ కాంబినేషన్ గురించి ప్రచారం జోరుగా సాగుతోంది. కానీ ఇందులో ఎలాంటి వాస్తవం లేదు. వాళ్లిద్దరూ కలిశారనేది నిజం. కొన్ని ఐడియాస్ షేర్ చేసుకున్నారనేది కూడా నిజం. కానీ ఈ కాంబినేషన్ పై ఎలాంటి కన్ ఫర్మేషన్ లేదు. ఇదే విషయాన్ని పరిశ్రమ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభాస్ ప్రస్తుతం వరుసగా పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా ఉన్నాడు. ఓవైపు దర్శకుడు సందీప్ వంగాతో స్పిరిట్ షూటింగ్ జరుగుతోంది. మరోవైపు ఫౌజీ సెట్స్ పై ఉంది. వాటితో పాటు కల్కి-2 సినిమా పనులు కూడా కొనసాగుతున్నాయి. అనంతరం సలార్-2 కూడా లైన్‌లో ఉంది. ఇలాంటి బిజీ షెడ్యూల్ మధ్య ప్రభాస్ మరో కొత్త ప్రాజెక్ట్‌కు కాల్షీట్లు కేటాయించే పరిస్థితి లేదు. ఇక ఆదిత్య ధర్ విషయానికి వస్తే.. ఆయనకు ఇప్పటికే జియోతో మరో చిత్రానికి కమిట్‌మెంట్ ఉంది. జీ స్టూడియోస్ కూడా ఆయనతో కొత్త ప్రాజెక్ట్ కోసం ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా ఓటీటీలో విడుదలైన ధురంధర్-2 (ది రివెంజ్) రికార్డ్ వ్యూస్ తో దూసుకుపోతోంది. రణ్వీర్ సింగ్ హీరోగా వచ్చిన ఈ ఫ్రాంచైజీ ఆల్ టైమ్ హిట్స్ లో ఒకటిగా నిలిచింది. అందువల్ల ప్రభాస్ -- ఆదిత్య ధర్ కాంబినేషన్ పై ప్రస్తుతానికి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. వీళ్ల మధ్య ఎలాంటి కథా చర్చలు జరగలేదు. కానీ కొన్ని నిర్మాణ సంస్థలు మాత్రం వీళ్లను కలిపే ప్రయత్నం చేస్తున్నాయన్నది మాత్రం నిజం.



## సూర్య '50'వ సినిమా టాలీవుడ్ డైరెక్టర్‌తోనేనా? హాట్ టాపిక్‌గా ఆ క్రేజీ కాంబినేషన్!


కోలీవుడ్ వర్గాల్లో ఇప్పుడు ఒక ఆసక్తికరమైన వార్త హల్‌చల్ చేస్తోంది. వైవిధ్యభరితమైన పాత్రలతో దేశవ్యాప్తంగా భారీ క్రేజ్ సంపాదించుకున్న స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ఇటీవలే 'కరుప్పు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, తన నటనతో విమర్శకుల ప్రశంసలు సైతం దక్కించుకుని మంచి జోష్‌లో ఉన్నారు సూర్య. ఈ ఉత్సాహంతోనే ఆయన తన తదుపరి చిత్రాలను శరవేగంగా పూర్తి చేసే పనిలో పడ్డారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో తన 46వ చిత్రమైన 'విశ్వనాథ్ అండ్ సన్స్' షూటింగ్‌ను ముగించుకుని, విడుదలకు సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు చిత్రబృందం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా విడుదలైన వెంటనే సూర్య ఏమాత్రం గ్యాప్ తీసుకోకుండా తన 47వ ప్రాజెక్టును పట్టాలెక్కించబోతున్నాడు. క్రేజీ డైరెక్టర్ జీతూ మాధవన్ దర్శకత్వంలో 'సూర్య 47' సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రంతో పాటు సూర్య ఫ్యూచర్ లైనప్‌లో టాలెంటెడ్ డైరెక్టర్లు పా రంజిత్, టి.జె.జ్ఞానవేల్ వంటి ప్రముఖ దర్శకులు కూడా లైన్‌లో ఉన్నారు. వీరితో చేయబోయే సినిమాలు కూడా విభిన్నమైన జోనర్లలో ఉండబోతున్నాయని సమాచారం. అయితే వీటన్నింటికంటే ముఖ్యంగా ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో సూర్య కెరీర్‌కు సంబంధించిన ఒక ల్యాండ్‌మార్క్ మూవీ గురించిన చర్చ చాలా బలంగా నడుస్తోంది. సూర్య సినీ ప్రస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన, మైల్‌స్టోన్ లాంటి 50వ చిత్రాన్ని (సూర్య 50) టాలీవుడ్ టాప్ కమర్షియల్ మాస్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కించబోతున్నారనే టాక్ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో జోరుగా వినిపిస్తోంది. అనిల్ రావిపూడి చెప్పిన ఒక వినూత్నమైన కమర్షియల్ లైన్ సూర్యకు విపరీతంగా నచ్చిందని, అందుకనే ఈ మైల్‌స్టోన్ ప్రాజెక్ట్‌ను ఆయనకు అప్పగించే ఆలోచనలో సూర్య ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రేజీ కాంబినేషన్‌కు సంబంధించిన చర్చలు ఇప్పటికే ముగింపు దశకు చేరుకున్నాయని, అన్ని కుదిరితే త్వరలోనే ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




## నాని 'ది ప్యారడైజ్' షూటింగ్ ఆలస్యం.. రెండు పార్టులుగా ప్లాన్ చేస్తున్నారా?

టాలీవుడ్ స్టార్ నటుడు నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన భారీ చిత్రం 'ది ప్యారడైజ్'. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ 'దసరా' తర్వాత వస్తున్న సినిమా కావడంతో, ఈ ప్రాజెక్ట్‌పై ప్రకటన వచ్చిన మొదటి రోజు నుంచే అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ చిత్రంలో నాని సరసన కయాదు లోహర్ కథానాయికగా నటిస్తోంది. అయితే, ప్రస్తుతం ఈ సినిమా చుట్టూ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. సినిమా షూటింగ్ ఊహించిన దానికంటే ఎక్కువగా ఆలస్యం అవుతుండడం, మరోవైపు సినిమాపై ఉన్న హైప్ క్రమంగా తగ్గే ప్రమాదం ఉందనే ఆందోళన అభిమానుల్లో వ్యక్తమవుతుండడమే దీనికి ప్రధాన కారణం. సాధారణంగా నాని సినిమాలు చాలా వేగంగా, పక్కా ప్లానింగ్‌తో పూర్తవుతుంటాయి. కానీ, 'ది ప్యారడైజ్' విషయంలో మాత్రం కథ వేరేలా కనిపిస్తోంది. అనుకున్న సమయానికి సినిమా పూర్తి కాకపోవడం నాని అభిమానులను సైతం తీవ్ర ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఎందుకంటే, ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైనప్పటి నుండి నాని గానీ, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల గానీ, లేదా ఈ చిత్రంలోని ఇతర ముఖ్య నటీనటులు గానీ మరే ఇతర కొత్త సినిమాకూ కమిట్ అవ్వలేదు. అందరూ పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే తమ దృష్టిని కేంద్రీకరించారు. అయినప్పటికీ, గత కొన్ని నెలలుగా నిరంతరాయంగా షూటింగ్ జరుగుతున్నా, ఇంకా దాదాపు రెండు నెలలకు పైగానే టాకీ పార్ట్ మరియు మేజర్ యాక్షన్ షెడ్యూల్స్ బ్యాలన్స్ ఉన్నాయనే సరికొత్త రూమర్స్ ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తున్నాయి. ఈ సుదీర్ఘమైన షూటింగ్ షెడ్యూల్స్ వెనుక ఉన్న అసలు కారణాలపై ఇప్పుడు సరికొత్త ఊహాగానాలు మొదలయ్యాయి. ఇన్ని రోజులుగా చిత్రీకరణ జరుపుకుంటుందంటే, 'ది ప్యారడైజ్' చిత్రాన్ని ఒకేసారి రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## మొదటి వారంలోనే రూ.345 కోట్లు.. రూ. 400 కోట్ల దిశగా రామ్ చరణ్ 'పెద్ది'




రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన మోస్ట్ అవేటెడ్ మూవీ 'పెద్ది' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. 'ఉప్పెన' ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా, గత వారం భారీ అంచనాల మధ్య థియేటర్లలోకి వచ్చింది. విడుదలకు ముందు నుంచే ఈ సినిమాపై ఉన్న క్రేజ్ కారణంగా, బుధవారం సాయంత్రం ప్రదర్శించిన పెయిడ్ ప్రీమియర్స్ నుంచే ఈ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్, బ్లాక్ బస్టర్ రివ్యూస్ సొంతం చేసుకోవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి ఓపెనింగ్స్‌ను నమోదు చేసింది. ఆ అద్భుతమైన ఊపును అలాగే కొనసాగిస్తూ.. ఇప్పుడు ఈ చిత్రం విజయవంతంగా మొదటి వారం రన్‌ను పూర్తి చేసుకుని థియేటర్ల దగ్గర రియల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇక కలెక్షన్ల విషయానికి వస్తే, 'పెద్ది' కేవలం మొదటి వారంలోనే ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ. 345 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేసింది. రామ్ చరణ్ కెరీర్‌లోనే సోలో హీరోగా ఇది బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి మల్టీస్టారర్ చిత్రం తర్వాత చరణ్ సత్తాను ఒంటరిగా బాక్సాఫీస్ వద్ద నిరూపించిన చిత్రమిదేనని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ఎక్కడా తగ్గకుండా చాలా వేగంగా 400 కోట్ల మార్కు వైపు దూసుకుపోతోంది. లాంగ్ రన్‌లో ఈ చిత్రం ఇంకెన్ని వందల కోట్ల క్లబ్‌లో చేరుతుందో, ఎక్కడ ల్యాండ్ అవుతుందో చూడాలని ఇండస్ట్రీ వర్గాలు ఎంతో ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్‌కు తోడు, ఆయన సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించి తన నటనతో, గ్లామర్‌తో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే సీనియర్ నటుడు జగపతి బాబు, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ తమదైన సాలిడ్ మరియు వైవిధ్యమైన పాత్రల్లో నటించి సినిమాకు మరింత బలాన్ని చేకూర్చారు. ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాకు ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఏఆర్ రెహమాన్ అందించిన అద్భుతమైన సంగీతం మరియు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ (బీ+వీ) సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అత్యంత భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వచ్చిన ఈ చిత్రం చరణ్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ మైల్‌స్టోన్‌గా నిలిచిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,